నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ రీజియన్
శనివారం | డిసెంబర్ 30, 2023 | www.navatelangana.com



మంత్రులను కలిసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్ , మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రి సీతక్క , రాష్ట్ర వ్యవసాయ, చేనేత శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర్‌రావులను శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గ అభివృద్ధిపై పలు అంశాలు చర్చించి, త్వరలో భువనగిరి నియోజకవర్గంలో పర్యటించాలని కోరినట్లు తెలిపారు.

ఆకుపాముల, నేలమర్రిలో ప్రజాపాలన

నవతెలంగాణ-మునగాల



మండలపరిధిలోని నేలమర్రి, వెంకట్రాంపురం, ఆకుపాముల, కృష్ణానగర్ గ్రామాల్లో శుక్రవారం ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి లబ్దిదారుల నుంచి ఆరు గ్యారంటీలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు.మండలంలోని ఆకుపాముల గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకట్రావు,అడిషనల్ ఎస్పీ మేక నాగేశ్వరరావు,ఆర్డీవో సూర్యనారాయణ,తహసీల్దారు ఆంజనేయులు, నేల మర్రిలో అడిషనల్ కలెక్టర్ ప్రియాంక, మండల ప్రత్యేక అధికారి సతీష్‌బాబు, ఎంపిడిఓ విజయలక్ష్మి ఎస్సై లోకేష్‌యాదవ్,ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.



అన్నదాతకు కష్టాలు

- అనావృష్టి, అకాల వర్షాలతో తగ్గిన పత్తి, వరి దిగుబడి
- అందని మద్దతు ధర
- బోర్లు, బావులే రైతులకు ఆధారం
- ఈ ఏడాది రైతులకు నిరాశే

నవతెలంగాణ-సూర్యాపేట

ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించక ప్రతి సంవత్సరం సీజన్లో రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. ప్రధానంగా రాజకీయ నాయకులు మాత్రం వేదికలపై రైతులను ఉద్దేశించి రైతు దేశానికి వెన్నెముక వారి లేనిదే రాజ్యం లేదని ప్రగల్భాలు పలుకుతున్నారే తప్ప వారి అష్ట కష్టాలలో మాత్రం భాగస్వాములు కాలేకపోతున్నారు. రైతులకు అతివృష్టి వచ్చిన అనావృష్టి వచ్చిన నష్టం, కష్టం తప్పడం లేదు. ప్రధానంగా అతి, అనావృష్టి లో రైతులు కష్టపడి పండించిన అరకొర పంటలను అమ్ముకునేందుకు మార్కెట్కు తీసుకొస్తే ఇక్కడ దళారులు, ఖరీదు దారులు, అధికారులు కుమ్మక్కై గిట్టుబాటు ధర దక్కనివ్వకుండా తక్కువ ధరలకే పంటలను కొనుగోలు చేస్తూ రైతులను నిలువునా దోచుకోవడం ప్రతి సంవత్సరం ఆనవాయితీగా మారింది. ప్రధానంగా రైతులు ఈ ఏడాది ఉత్సాహంగా పంటలు సాగుచేయగా, ఆశించిన స్థాయిలో దిగుబడులు రాలేదు. అటు యాసంగి, ఆ తర్వాత వానాకాలం సీజన్ పంటలు రైతుల ఆశలను అడియాస చేశాయి.ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ రంగం ఈ ఏడాది ఒడిదొడుకుల మధ్య సాగింది.

రాష్ట్రంలోనే ఉమ్మడి నల్గొండ జిల్లాలోనే అత్యధికంగా వరి, పత్తి పంటలు సాగవుతున్నాయి. అయితే ఈ ఏడాది ఉమ్మడి జిల్లా సాగుకు ఆయువుపట్టు అయిన కృష్ణా పరి వాహకంలో నీటి ప్రవాహం లేకపోవడం, రెండు రాష్ట్రాల వరప్రదాయిని అయిన నాగార్జునసాగర్ డెడ్ స్టోరేజీకి చేరుకోవడంతో నల్గొండ, సూర్యాపేట జిల్లాలోని ఎడమ కాల్వ కింద ఉన్న సుమారు 3.5 లక్షల ఎకరాల ఆయకట్టు బీళ్లుగా మారనున్నాయి. మరోవైపు ఈ ఏడాది వేసవిలో దాదాపు వారం రోజుల పాటూ ఆకాల వర్షాలతో కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకువచ్చిన ధాన్యం తడిసి ముద్దయింది. చాలా చోట్ల వరదకు వడ్లు కొట్టుకుపోయాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వానాకాలం, యాసంగిలో సుమారు 11.50లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగయ్యాయి. ప్రధానంగా నల్లగొండ జిల్లాలో అత్యధికంగా పత్తి, వరి, యాదాద్రి జిల్లాలో వరి, సూర్యాపేటలో వరితో పాటు ఇతర మెట్ట పంటలు సాగయ్యాయి. రైతులు ప్రధానంగా పత్తి, వరిపై ఆశలు పెట్టుకోగా వరుణుడు దెబ్బతీశాడు. వరుస వర్షాలతో పత్తిచేలు దెబ్బతినగా, విత్తనాల సమస్య, తెగుళ్ల బెడదతో వరి దిగుబడి పడిపోయి రైతులకు నష్టాన్ని మిగిల్చాయి. ఉమ్మడి జిల్లా రైతులు ఈ ఏడాది వరి, పత్తి పై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు.ఈ క్రమంలో నల్గొండ జిల్లాలో వరి 504208 లక్షల ఎకరాల్లో సాగు అయింది. యాదాద్రి జిల్లాలో 286500 లక్షల ఎకరాల్లో వరి సాగు అయింది. ఇక సూర్యాపేట జిల్లాలో 296300 లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు.ఈ క్రమంలో గత ఖరీఫ్ సీజన్ కంటే కూడా ఈ సీజన్లో ధాన్యం దిగుబడి ఉన్నప్పటికీ గిట్టుబాటు ధర లభించక రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ క్రమంలోనే రైతులు ప్రతి సంవత్సరం పంటలు పండించడానికి పెట్టుబడులు తెచ్చి పెట్టుబడులకు అప్పులు తీర్చలేక గిట్టుబాటు ధర లభించక ఆత్మహత్య లకు పాల్పడుతున్న సంఘటనలు చోటు చేసుకున్నాయి.ప్రధానంగా వ్యవసాయ రంగానికి ఏ మాత్రం కలిసిరాలేదు. అదేవిధంగా నల్లగొండ జిల్లాలో పత్తి 645775 లక్షల ఎకరాల్లో సాగు చేశారు.యాదాద్రి జిల్లాలో పత్తి 110344 లక్షల ఎకరాల్లో సాగు అయింది. ఇక సూర్యాపేట జిల్లాలో పత్తి మాత్రం 98500 వేల ఎకరాల్లో సాగు చేశారు. అకాల వర్షాలు ఈ ఏడాది పత్తి దిగుబడిపై ప్రభావం చూపాయి. గత ఏడాది వానాకాలంలో సైతం ఇదే పరిస్థితిని రైతులు ఎదుర్కొన్నారు. ఈ ఏడాది దిగుబడి వచ్చిన కాస్త పత్తిని విక్రయిద్దామనుకుంటే ధర పడిపోయింది. చివరికి పెట్టుబడులు కూడా వెళ్లేలా లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుత సీజన్‌లో ఎకరాకు 10నుంచి 12 క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుందని భావించగా, 4 నుంచి 6 క్వింటాళ్ల లోపే వచ్చింది. ప్రభుత్వం పత్తికి మద్దతు ధర క్వింటాకు రూ.6,380గా నిర్ణయించింది. కాగా, తొలుత మార్కెట్‌లో క్వింటాకు రూ.9వేలకు పైగా ధర పలకడంతో ప్రభుత్వరంగ సంస్థ సీసీఐ రంగంలోకి దిగలేదు. ప్రస్తుతం ధర రూ.7,300కు పడిపోయింది. పత్తి ఏరివేతకు కొన్ని ప్రాంతాల్లో కూలీలు దొరక్కపోవడంతో ఇతర జిల్లాల నుంచి, ప్రాంతాల నుంచి తీసుకొచ్చి పత్తి తీస్తున్నారు. పత్తి ధర మార్కెట్‌లో రూ.7,300 ఉండగా, రానున్న రోజుల్లో రూ.5,000 లోపు ధర పలుకుతుందని వ్యాపారులు రైతులను భయపెట్టి ధర తగ్గించి కొనుగోలు చేస్తున్నారు. ప్రభుత్వ రంగ సంస్థ సీసీఐ ఈసారి కొనుగోళ్లు చేపట్టక పోవడం దళారులు, వ్యాపారులకు కలిసొచ్చింది. ట్రాన్స్‌పోర్ట్ చేసి జిన్నింగ్ మిల్లులకు వెళ్లే పరిస్థితి లేని రైతులు గ్రామాల్లో దళారులకే పత్తి విక్రయిస్తున్నారు.



సగానికి తగ్గిన సాగు

అనావృష్టి పరిస్థితులు, ఆకాల వర్షాలతో ప్రధాన పంటలయిన వరి, పత్తి దిగుబడులు గణనీయంగా తగ్గాయి. గత ఆరేళ్లుగా వరుసగా 11 పంటలకు నాగార్జున సాగర్ నుంచి ఎడమ కాల్వ ఆయకట్టుతో పాటూ ఎస్ఎల్బీసీ ఆయకట్టు, చెరువుల కింద గరిష్ట స్థాయిలో వరి పంట సాగవగా.. ఈ ఏడాది ఎగువ నుంచి వరద లేకపోవడం, స్థానికంగానూ లోటు వర్షపాతం నమోదవడంతో వరి, పత్తి సాగు వైపు రైతులు మొగ్గు చూపలేదు. గతే సంవత్సరం వానాకాలం సీజన్లో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 11.3 లక్షల ఎక రాల్లో వరి పంట సాగవగా, ఈ ఏడాది వానాకా లంలో అది 9.1 లక్షల ఎకరాలకు చేరింది. సుమారు లక్షల 2.2 ఎకరాల వరి సాగు తగ్గింది.

అతివృష్టితో ఎదుగుదల లోపించిన పత్తి

ఆకాల వర్షాలతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు రూ.20 కోట్ల మేర ధాన్యం తడిసి పాడయిందని సంబంధిత అధి కార వర్గాల ద్వారా తెలిసింది. మరో 10 వేల ఎకరాల్లో పంట నష్టం జరి గింది. పంటల బీమా పథకం లేకపో వడంతో రైతుకు ఒక్క రూపాయి బీమా చక్కని పరిస్థితి నెలకొంది. మరోవైపు పత్తి సాగు సైతం గతేడాదితో పోలిస్తే తగ్గింది. సరైన సమయాల్లో వర్షాలు లేకపోవడం, చీడపీడల బెడదతో దిగుబడులు అమాంతంగా పడి పోయాయి. గతేడాది 10.5 లక్షల ఎకరాల్లో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పత్తి పంటను రైతులు పండించగా ఈ ఏడాది 8.5 లక్షల ఎకరాలకు తగ్గింది. దిగుబడి గతంలో ఎకరాకు 4 క్వింటాళ్లు రాగ ఈ ఏడాది అది 2.5 క్వింటాళ్ల కు పడిపోయింది. కొన్ని చోట్ల పెట్టుబడి వచ్చే అవకాశం లేదు.

పడిపోయిన భూగర్భ జలాలు

గత యాసంగిలో ఎడమ కాల్వ పరిధి ఆయకట్టుతో పాటూ ఎస్ఎల్బీసీ, చెరువులు, కుంటలు, బోరు బావుల కింద 11 లక్షల ఎక రాల్లో వరి సాగైంది. ఈ ఏడాది డిసెంబరు 20 వరకు అది కేవలం 48 వేల ఎకరాలకు పడిపోయింది. సాగర్ ఆయకట్టుకు నీటి విడుదల లేదని, ప్రాజెక్టులో తాగునీటి అవసరాలకేనని ఇప్పటికే ప్రభుత్వం స్పష్టం చేసిన నేపథ్యంలో ఆయ కట్టు భూములు ఈ యాసంగిలో ఏ పంట లేకుండా బీళ్లుగా ఉండనున్నాయి.అదేవిధంగా కాల్వలు, చిన్ననీటి వనరుల్లో నీటి నిల్వలు అడుగంటడంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గతంలో ఎన్నడూ లేని విధంగా భూగర్భజ లాలు పడిపోయాయి. నల్గొండలో అత్యధికంగా 7.61 మీటర్ల లోతుకు నీటి నిల్వలు పడిపోగా సూర్యా పేటలో అది 5.33మీటర్లు, యాదాద్రిలో 5.40 మీటర్లుగా ఉంది.

సన్నగిల్లుతున్న రైతుల ఆశలు

వానాకాలం సాగుపై రైతుల ఆశలు రోజు రోజుకూ సన్నగిల్లుతున్నాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఈ సీజన్‌లో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో వ్యవసాయంపై నీలిమేఘాలు కమ్ముకుంటున్నాయి. అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురుస్తున్నా సాగుకు అనుకూలంగా లేవు. గత ఏడాది జూలై మాసంలో వర్షాలు కురిసి చెరువులు, కుంటలు నిండి అలుగులు పోయడంతో పాటు నాగార్జునసాగర్, మూసీ, ఎస్సారెస్పీ ప్రాజెక్టుల నుంచి నీటిని విడుదల చేయడంతో ఉమ్మడి జిల్లాలో సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. కాగా ఈ ఏడాది ఉమ్మడి జిల్లాలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. ఉమ్మడి జిల్లాలో లోటు వర్షపాతం నమోదుకాగా, సాగు విస్తీర్ణం పూర్తిగా పడిపోయింది.వానాకాలంలో ఇప్పటి వరకు సమృద్ధిగా వర్షాలు లేకపోవడంతో పం టల సాగుపై రైతులు ఆశలు వదులుకుంటున్నారు. ఉమ్మడి జిల్లాలో కేవలం బోరు, బావుల ఆధారంగా అక్కడక్కడ రైతులు పంటలు సాగుచేస్తుండగా, భారీ వర్షాలు లేక పోవడంతో వాటిలో సైతం భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని, సీజన్ మొత్తానికి సరిపడా పంటలకు నీరందదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నాగార్జున సాగర్ రోజు రోజుకూ డెడ్‌స్టోరీజీ దిశగా వెళ్తోంది. తుంగతుర్తి, సూర్యాపేట నియోజవర్గాలకు సాగునీరందించే ఎస్సారెస్పీ కాల్వలకు నీటి విడుదల నేటికీ ఖరారు కాలేదు. ప్రస్తుతం శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టులో నీటి నిల్వ లు లేకపోవడంతో ఎస్సారె-స్పీ కాల్వలకు నీరు ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి ఉంది. మూసీ ఆయకట్టులో నీటినిల్వ ఆశాజనకంగా ఉన్నా, పంటలకు పూర్తిస్థాయి నీరిస్తారా అనేది కూడా ప్రశ్నార్థకమే. ఈ నేపథ్యంలో సాగుపనులపై రైతుల ఆశలు సన్నగిల్లుతున్నాయి.



ప్రజాపాలనలో పార్టీ శ్రేణులు జోక్యం చేసుకోవాలి

- రానున్న ఎంపీ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని ఓడించాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటిరంగారెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు స్కీంలను ప్రజల్లోకి తీసుకుపోయేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని సీతారామ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఆ పార్టీ జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న బీఆర్ఎస్‌ను ఓడించేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారన్నారు.అందులో భాగంగానే ప్రజలు కాంగ్రెస్‌కు ఓటువేశారన్నారు.కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల మధ్య పోటీగా ఓటర్లు చూశారే తప్ప మూడోపార్టీకి అవకాశం ఇవ్వలేదన్నారు.రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు సక్రమంగా అమలు చేయకపోవడం, నిరంకుశంగా వ్యవహరించడం, కుటుంబ పాలన, అవినీతి, నిధుల దుర్వినియోగం, స్థానిక ఎమ్మెల్యేలపై ఉన్న వ్యతిరేకత కారణంగా బీఆర్ఎస్ ఓటమిపాలైందన్నారు.బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు సంబంధించిన వారు విచ్చలవిడిగా డబ్బు, మద్యం, మటన్, చికెన్ పంచి పెట్టారని విమర్శించారు. అనేక రకాలుగా ప్రలోభాలకు గురిచేసి ఓట్లను ఆకర్షించే విధంగా చేశారన్నారు. పార్టీ క్యాడర్ మరింత ప్రజలకు దగ్గరకు కావాలన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని పార్టీ నిర్మాణాన్ని చక్కదిద్దుకోవాలని సూచించారు. కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు అన్నింటిని చిత్తశుద్ధితో అమలు చేయాలని కోరారు. కమ్యూనిస్టులకు ఓట్లు, సీట్లు ముఖ్యం కాదని, ప్రజా సమస్యలకే అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు.రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధికంగా గ్రామపంచాయతీ లు గెలిచేందుకు ఇప్పటినుండి కార్యాచరణ సిద్ధం చేయాలని కోరారు. జిల్లా కార్యదర్శి వర్గసభ్యురాలు చెరుకు ఏకలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు కోట రమేష్, కట్టా నర్సింహ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరి రావు,మట్టిపల్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శులు పాల్గొన్నారు.

రేషన్‌కార్డు లేకపోయినా దరఖాస్తు చేసుకోవచ్చు

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్



రేషన్‌కార్డు లేనివారు కూడా ప్రభుత్వ పథకాలకు దరఖాస్తులు చేసుకోవచ్చని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ మండలంలోని తక్కెళ్లపాడు, ఊట్లపల్లి గ్రామాల్లో నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై పది సంవత్సరాల కాలంలో గత ప్రభుత్వం ఒక్క రేషన్‌కార్డు కూడా జారీ చేయలేదని ఆరోపించారు.రేషన్‌కార్డు లేని వారు తెల్ల కాగితంపై రేషన్‌కార్డు అప్లికేషన్ కూడా రాసి ఇవ్వొచ్చన్నారు.ప్రజాపాలన కార్యక్రమం జనవరి 6 వరకు కొనసాగుతున్నందున ప్రజలంతా సంయమనం పాటిస్తూ అధికారులకు సహకరిస్తూ తమ దరఖాస్తులను అందచేయాలని కోరారు. దరఖాస్తు పత్రాలు బయట ఎక్కడా లభించవని, ప్రభుత్వమే ఉచితంగా ప్రతి ఒక్కరికి అందచేస్తుందన్నారు.రాష్ట్రంలో కొత్త వేరియంట్ కరోనా కేసులు ఎక్కువవుతున్నందున ప్రతి ఒక్కరు భౌతికదూరం పాటిస్తూ ఇతరులకు ఇబ్బందులు కలుగకుండా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో కార్యక్రమంలో ఎంపీడీవో జ్యోతిలక్ష్మి, సర్పంచ్ శ్రీను, కాంగ్రెస్ నాయకులు గాయం ఉపేందర్‌రెడ్డి, గుండునరేందర్, మేడ సురేందర్‌రెడ్డి, గ్రామశాఖ నాయకులు, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

గొర్ల పంపిణీ ప్రక్రియ వేగవంతం చేయాలి

నవతెలంగాణ -ఆలేరుటౌన్

జిల్లాలో గొర్ల పంపిణీ ప్రక్రియ వేగవంతం చేయాలని శ్రీకృష్ణ యాదవ సంఘం మండల అధ్యక్షులు రాజబోయిన కొండల్ యాదవ్ కోరారు.శుక్రవారం మండలంలోని కొలను పాక గ్రామంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో గొర్ల పంపిణీ ప్రక్రియ లో భాగంగా 260 మంది లబ్దిదారులకుగాను 130 మందికి మొదటి విడత పంపిణీ జరిగిందన్నారు. రెండో విడత లో వివిధ కారణాలతో 130 మంది లబ్దిదారులకు జాప్యం జరిగిందని దీంతో నష్టపోయారని గుర్తు చేశారు.ఎక కాలంలో గొర్ల కాపరులకు గొర్ల పంపిణీ జరిపి, వారి వృద్ధికి పాటుపడాలని కోరారు.

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలి

- మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-కట్టంగూర్



అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసి మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుంచాలని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ జెల్లా ముత్తి లింగయ్య అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని సంక్షేమ పథకాలపై అధికారులు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. పెండింగ్ లో ఉన్న సమస్యలను తన దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని అధికారులు, ప్రజాప్రతినిధులకు సూచించారు. కట్టంగూర్ నుండి ఈదులూరు మీదుగా బైరవునిబండ, పరడ, నక్కలపల్లి, కట్టంగూర్ నుండి కురుమర్తి మీదుగా శాలిగౌరారం సింగిల్ రోడ్లను డబుల్ రోడ్డుగా మారస్తానని తెలిపారు. మూసీ నీటిని ఆసీఫ్ నహర్ కాలువ ద్వారా అయిటిపాముల రిజర్వాయర్ ను నింపేందుకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తొలిసారిగా మండల సర్వసభ్య సమావేశానికి హాజరైన సందర్భంగా పరువురు సర్పంచ్లు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. సమావేశంలో ఎంపీడీఓ పోరోళ్ల సునీత, తహసీల్దార్ స్వప్న, ఎంపీఓ పర్వేజ్, పీఏసీఎస్ చైర్మన్ నూక సైదులు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నవీన్ పంచాయతీరాజ్ ఏఈ జమీల్, సర్పంచ్ లు, ఎంపీటీసీ లు మాద యాదగిరి, సుంకరబోయిన వెంకన్న, గుర్రం సైదులు, వడ్డె సైదిరెడ్డి, ఐతగోని నారాయణ, చెనగోని సతీష్, నర్సిరెడ్డి, గడుసు అనిత అధికారులు పాల్గొన్నారు.

గంజాయి సేవించినా,విక్రయించినా కఠినచర్యలు

- అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు

నవతెలంగాణ-కోదాడరూరల్



గంజాయి సేవించినా, విక్రయించినా కఠిన చర్యలు తప్పవని అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలోని డీఎస్పీ కార్యాలయ ఆవరణలో హుజూర్‌నగర్ సర్కిల్ పరిధిలో గంజాయి అలవాటుగా చేసుకుని సేవిస్తూ గతంలో పట్టుబడిన కేసులలో రికార్డులలో ఉన్న యువకులకు కౌన్సెలింగ్ ఇస్తూ మాట్లాడారు.గంజాయి సేవించడం విక్రయించడం వలన పెద్దపెద్ద కేసులు శిక్షలు కూడా పడతాయన్నారు.దీనివలన సమాజంలో అనేక ఇబ్బందులు పడాలని తల్లిదండ్రులకు భారం అవుతారని కౌన్సెలింగ్ ఇచ్చినట్లు తెలిపారు. గంజాయి సేవించిన విక్రయించిన రవాణా చేసిన చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రకాష్‌యాదవ్, టౌన్ సీఐ రాము, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పప్పులు, కూరగాయల ధరలకు రెక్కలు

సామాన్యుడికి మళ్లీ చుక్కలు

నవతెలంగాణ-నల్లగొండటౌన్



ఖరీఫ్-రబీ సీజన్?ల మధ్య సమయాన్ని(ఆగస్టు?, సెప్టెంబర్?) ధరల కాలంగా పిలిచే పరిస్థితి ఏర్పడింది. నిత్యవసర ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. పెరుగుతున్న ధరలు చూస్తుంటే తినాలన్న ఆశ చచ్చిపోతుంది. మధ్యతరగతి కుటుంబాలు తినేదెలా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఖరీఫ్?-రబీ సీజన్?లకు మధ్య ఉన్న కాలంలో నిత్యవసర ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. దీనివల్ల సామాన్య మానవుడు తనకి నచ్చింది తినాలంటే ఆలోచించే పరిస్థితి వచ్చింది. నల్లగొండ జిల్లాలో రోజు రోజుకు పెరుగుతున్న ధరలు చూసి గుండెల్లో గుబులు పుడుతున్నాయి. చివరికి ఏది తక్కువగా ఉంటే దాంతో సరిపెట్టుకునే పరిస్థితి నెలకొంటోంది. పప్పులు, కూరగాయల ధరలు చూస్తుంటే తినాలనే ఆశ చచ్చిపోతుంది. కిలో రూ.50 ఉన్న ఉల్లిపాయలు, టమాటాలు ప్రస్తుతం రూ.30కి తగ్గినా పూర్వస్థాయికి తగ్గలేదు. కూరగాయలైతే కిలో రూ.70 నుంచి రూ.80 వరకూ ఉన్నాయి. కందిపప్పు ధర రూ.40 నుంచి రూ.70 వరకూ పెరిగింది. ఇలానే మరిన్ని పప్పుల ధరలు పెరిగాయి రెండు నెలల క్రితం రూ.150 వరకూ ఉన్న కందిపప్పు ధర ప్రస్తుతం రూ.220 ఉంది. మిగతా పప్పుల ధరలు కూడా రూ.20 నుంచి రూ.30 వరకూ పెరిగాయి. ఇడ్లీ, దోశ వేసుకుందామంటే మినప పప్పు ధర చూసి సామాన్యులు భయపడుతున్నారు. కిలో రూ.180 వరకూ ఉంది. రూ.వందకు దొరికే పెసరపప్పు కూడా రూ.140కి పైగా పెరిగిపోయింది. కిలో బీరకాయ రూ.80లు అయింది. 10 రోజుల క్రితం వరకూ కిలో రూ.35లు ఉన్న బెండకాయ ఒక్కసారి రెట్టింపు ధర పలుకుతోంది. ప్రస్తుతం రూ.70గా ఉంది. దాదాపు చాలా కూరగాయలు రూ.70- 80కి చేరుకున్నాయి. ఇక కిలో అల్లం రూ.160, వెల్లుల్లి కిలో రూ.370 చొప్పున మార్కెట్?లో లభిస్తోంది. రైతుబజారు ధరలు కిలో దగ్గర రూ.10 నుంచి 15 తక్కువగా ఉన్నా అక్కడ కూడా ధరలు చూస్తే ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

నిత్యవసర ధరల వివరాలు

వస్తువు	2 నెలల క్రితం ధర(కిలో)	ప్రస్తుతం ధర(కిలో)
కందిపప్పు	రూ.150	రూ.220
పెసరపప్పు	రూ.100	రూ.140
పప్పు ధర		రూ.180
అల్లం		రూ.160
వెల్లుల్లి		రూ.370
బీరకాయ		రూ.80
బెండకాయ	రూ.35(10 రోజుల క్రితం)	రూ.70

పారదర్శకంగా గ్రామసభలు నిర్వహించాలి

- గ్రామసభలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



ప్రజాపాలన గ్రామసభలను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. మండలంలో రెండు రోజులుగా కొనసాగుతున్న ప్రజాపాలన గ్రామసభలను శుక్రవారం ఆయన తనిఖీచేశారు. మండలంలోని పుట్టపాక గ్రామంలో ఆకస్మికంగా ప్రజాపాలన గ్రామసభను పరిశీలించారు. లబ్దిదారులకు దరఖాస్తు ఫారాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ నూతన ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాలను పకడ్బందీగా అందజేసేందుకే ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహిస్తుందన్నారు. పారదర్శకంగా గ్రామసభలు నిర్వహించాలని అధికారులకు సూచించారు.లబ్దిదారులు తొందరపడకుండా వరుస క్రమంలో వచ్చి దరఖాస్తులను సేకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుత్తా ఉమాదేవి, తాసిల్దార్ కృష్ణ, ఎంపీడీవో రాములు, పుట్టపాక గ్రామ సర్పంచ్ సామల భాస్కర్, ఉప సర్పంచ్ వరకాల చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



పరిశ్రమ విస్తరణను నిలిపివేయాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

మండలంలోని వెలిమినేడు గ్రామ శివారులోని ఎంపీఎల్ స్టీల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ విస్తరణను నిలిపివేయాలని జిల్లా యువజన సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి మేడి హరికృష్ణ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన శుక్రవారం జిల్లా కాలుష్య నియంత్రణ అధికారి సురేష్ బాబుకు యువజన నాయకులు లెనిన్, సురేష్, ప్రదీప్, వెంకన్న తో కలసి వినతి పత్రాన్ని అందజేశారు. వచ్చే జనవరి 19న నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణను వెంటనే నిలిపివేయాలని, ఇందుకు అధికారులు తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

'అభయహస్తం'ను సద్వినియోగం చేసుకోండి: సర్పంచ్

నవతెలంగాణ-నూతనకల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అభయ హస్తం, ఆరు గ్యారంటీల పథక కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డి కోరారు.శుక్రవారం మండలకేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో అభయహస్తం దరఖాస్తుపత్రాలను అందజేత కార్యక్రమాన్ని ప్రారంభించారు. దరఖాస్తు ఫారాలను ప్రజలు కొనుగోలు చేయొద్దని, లబ్దిదారులకు ఉచితంగా అందజేస్తామన్నారు. దరఖాస్తుకు కావాల్సిన జీరాక్స్‌ను తమ వద్ద ఉంచుకొని గ్రామసభ రోజున అధికారులకు అందజేసి ప్రభుత్వం అందించే సంక్షేమపథకాలను పొందాల న్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది ,అంగన్వాడీ సిబ్బంది, ఏఎన్ఎంలు,ఆశాలు పాల్గొన్నారు.



విగ్రహాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మునగాల

మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ నాయకులు మహాత్మా గాంధీ,డాక్టర్ బీఆర్.అంబేద్కర్ పొట్టి శ్రీరాములు, జవహర్‌లాల్ నెహ్రూ విగ్రహాలను శుక్రవారం కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల పరిషత్ కార్యాలయం ముందు జాతీయ నాయకుల విగ్రహాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.వాసవీ క్లబ్ సేవ లను ఆమె కొనియాడారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్, ఎంపీపీ ఎలకా బిందు,స్థానిక ఎంపీటీసీలు వుప్పల రజిత జానికిరెడ్డి,కాసర్ల కల్పన శ్రీనివాస్, మునగాల పీఏసీఎస్ చైర్మెన్ కందిబండ సత్యనారాయణ, కాసర్ల కోటేశ్వరరావు,భీంపంగు శంకర్,గరిణె కోటేశ్వరరావు, వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ వంగవేటి వెంకట గురుమూర్తి,జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.



ప్రజాపాలనకు అపూర్వ స్పందన

- దరఖాస్తుదారులకు రశీదు ఇవ్వాలి
- ఏర్పాట్లపై జిల్లా యంత్రాంగానికి అభినందన
- ఉమ్మడి జిల్లా నోడల్ అధికారి ఆర్‌వీ.కర్ణన్
- కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని రాష్ట్ర వైద్య శాఖ డైరెక్టర్,ఉమ్మడి నల్గొండ జిల్లా నోడల్ అధికారి ఆర్‌వీ.కర్ణన్ అన్నారు. శుక్రవారం స్థానిక 19 వార్డు భగత్‌సింగ్‌నగర్‌లోని ఏర్పాటు చేసిన ప్రజాపాలనలో కలెక్టర్ ఎస్.వెంకట్రావ్‌తో కలిసి మాట్లాడారు.ప్రజాపాలనకు అన్ని జిల్లాలో ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని, జిల్లాలో ప్రజాపాలన ఏర్పాట్లు మంచిగా చేసినందుకు జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఉన్న అన్ని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతిలలో ప్రజలు ప్రజాపాలన వివిధ అంశాలకు సంబంధించిన దరఖాస్తులను అందచేసి సద్వినియోగం చేసుకుంటున్నారని తెలిపారు. రేషన్ కార్డులులేకపోయినా, కొత్తగా పెండ్లి అయిన వారు అధైర్యపడొద్దన్నారు. ప్రజాపాలనలో సమయానికి అందుబాటులో లేకపోయినా అట్టి వారు మరుసటి రోజు సబందిత గ్రామ పంచాయతీ సిబ్బంది, మున్సిపల్ సిబ్బందికి అందచేసి రశీదులు తీసుకొని భద్ర పరుచుకోవాలని విజ్ఞప్తి చేశారు.అభయ హస్తం కింద మహాలక్ష్మి, గృహలక్ష్మి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత, రైతు భరోసా పథకాలపై దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.గ్యాలరీలో ప్రజలు అందచేసి దరఖాస్తులను పరిశీలించి రశీదులు అందజేశారు.కలెక్టర్ వెంకట్రావు మాట్లాడుతూ జిల్లాలో ప్రజాపాలనకు విశేష స్పందన వస్తుందని ప్రశాంత వాతావరణంలో గ్రామ, మున్సిపాలిటీ వార్డులలో ప్రజలు పూర్తి స్థాయిలో ప్రజా పాలనను సద్వినియోగం చేసుకుంటున్నారన్నారు.జనవరి 6 వరకు ప్రజాపాలన నిర్వహిస్తామని దరఖాస్తులను ఉచితంగా ప్రజలకు అందచేస్తున్నా మన్నారు.ప్రజలు జీరాక్స్‌ప్రతులను కొనుగోలు చేయొద్దన్నారు.అర్జీదారులు నుండి దరఖాస్తుల స్వీకరణలో పారదర్శకత పాటిస్తూ రశీదులు అందజేస్తున్నట్టు తెలిపారు.అధికారులు నిర్దేశించిన విధంగా తమ విధులను నిర్వర్తించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, ఏఎస్పీ నాగేశ్వర్‌రావు, సూర్యాపేట నియోజక ప్రత్యేక అధికారి జెడ్పీ సీఈఓ సురేష్‌కుమార్, కౌన్సిలర్ సుంకరి అరుణ, దరఖాస్తుదారులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రజా పోరాటాలకు ఆకర్షితులై సీపీఐ(ఎం) లో చేరికలు

- మాజీ శాసనసభ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

సీపీఐ(ఎం) చేస్తున్న ప్రజా పోరాటాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పార్టీలో చేరుతున్నారని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన పార్టీ జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలపరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన పలువురు నూతనంగా పార్టీలో చేరారు పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాను కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో చేరడం అభినందనీయమన్నారు. చేరిన కార్యకర్తలను కంటికి రెప్పల కాపాడుకుంటామన్నారు.పార్టీలో చేరిన వారిలో పిల్లి సత్తయ్య, బద్దం మోహన్‌రెడ్డి, మున్న నాగమల్లు, బాణాల వెంకటరమణమ్మ ఉన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాదివెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, మండల కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి, గ్రామ నాయకులు అల్లిపురం సంజీవరెడ్డి, తొట్ల లింగయ్య,బత్తుల సోమయ్య,బొజ్జ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



పల్లె సీమలను కలుషితం చేస్తున్న బొగ్గుబట్టీలు

- పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-మోతె

పచ్చని చెట్లతో కళకళలాడవలసిన పల్లెసీమలు బొగ్గుబట్టీల వలన కళాహీనవుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యాన్న చర్చ గ్రామాల్లో జరుగుతుంది.చెట్లు నరికేత వలన వచ్చే అనర్థాలను వివరించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.పచ్చని చెట్ల వలన అడవులు దట్టంగా ఉంటేనే వరుణదేవుడు కరుణించిడం లేదు.కానీ కొంతమంది ధన సంపాదన కోసం పచ్చని చెట్లను నరికి ఎడారులుగా మారుస్తున్నారు.అలా మార్చడం వలన వర్షాలు కురవడం లేదు.బొగ్గుబట్టి ల వలన పల్లె వాతావరణం కలుషితమవుతుంది. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం అడవులను పెంచుతున్నా. పచ్చని చెట్లు ప్రగతి నాంది అంటూ నినాదాలు చేస్తున్న మరోవైపు స్వార్థబుద్ధితో చెట్లు నరికివేత యథేచ్ఛగా కొనసాగుతుంది.ఒకవైపు రూ. లక్షలు వెచ్చించి పచ్చదనం కోసం ప్రభుత్వం నర్సరీలో పచ్చనిమొక్కలను పెంచుతుంది.మరోవైపు కొందరు వ్యాపారులు స్వార్థం కోసం పచ్చని చెట్లను భూస్థాపితం చేసి ఇటుక బట్టీలకు బొగ్గుబట్టీలకు వాడుతున్న సంబంధిత అధికారులు తమకేమీ బాధని పెడచెవిన పెడుతున్నారని పల్లెల్లో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మండలంలోని రాయికుంటతండా, రాఘవపురం, నామవరం, బుర్కచర్ల గ్రామాల్లో బొగ్గుబట్టీల నిర్వహణ జోరుగా సాగుతున్నా అధికారులు అధికారులుపట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.గ్రామాల్లో ఎదుగుతున్న వేప, తుమ్మ, రాయి, మర్రి, మామిడి, సుబాబుచెట్లను బొగ్గుబట్టీలకు నరికివేస్తున్నారు.తయారైన బొగ్గును నకిరేకల్, హైదరాబాద్, విజయవాడకు తరలించి సొమ్ము చేసుకుంటున్న పరిస్థితి ఉంది.పర్యావరణ కాలుష్యం పాటు ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీసే ఇలాంటి బొగ్గుబట్టీల ఏండ్ల తరబడిగా గ్రామాల్లోని కొలువు తీరడం శోచనీయం. సంబంధిత అధికారులు బొగ్గుబట్టీలను గ్రామాలలో నిర్వహించకుండా చర్యలు తీసుకొని గ్రామస్తుల ఆరోగ్యాన్ని కాపాడాలని మండల ప్రజలు కోరుతున్నారు.





సామాజిక మాధ్యమాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల

విద్యార్థులు సామాజికమాధ్యమాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సోషల్‌మీడియా వలన జరుగుతున్న అనర్థాల పట్ల అవగాహన కలిగి ఉండాలని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ మహిళా సాధికారత కేంద్రం డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ మాదంశెట్టి చైతన్య అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్లలో అవగాహనా సదస్సు నిర్వహించారు. విద్యార్థులకు సోషల్ మీడియా వలన జరుగుతున్న అనర్థాల పట్ల అవగాహన కల్పించడంతో పాటు కెరిర్ గైడెన్స్, ఫోక్సోయాక్ట్ గురించి వివరణతోపాటు బాల్యవివాహాలపై అవగాహన సేఫ్ టచ్, అన్‌సేఫ్ టచ్, రుతుక్రమ పరిశుభ్రత నిర్వహణ, లింగ సమానత్వం స్కూల్ డ్రాప్ అవుట్ హెల్ప్‌లైన్స్ గురించి వివరించారు.ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ ఈ కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరంగా ఉండి విలువలతో కూడిన విద్య అందే అవకాశం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో జెండర్ స్పెషలిస్ట్ కుక్కడపు వినోద్, జూలూరి రేవతి, ఉపాధ్యాయులు మాతంగి సైదులు, కట్టా వెంకటేశ్వరరావు, చల్లా ప్రభాకర్‌రెడ్డి, భవాని, రవికుమార్,కృష్ణ ప్రసాద్, అన్నపూర్ణ,నగేష్, లాల్‌సాహెబ్, విజయలక్ష్మి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అవిశ్వాసాల కోసం కొనసాగుతున్న వినతులు

- చిమిర్యాల సొసైటీ చైర్మెన్‌పై అవిశ్వాసం

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని చిమిర్యాల సొసైటీ చైర్మన్ ముత్తావరపు రమేష్‌పై అవిశ్వాసం పెట్టేందుకు నాయకులు పావులు కదుపుతున్నారు. నియోజకవర్గంలో అవిశ్వాసాల జోరు కొనసాగుతుంది. ఇప్పటికే మున్సిపల్ చైర్‌పర్సన్ పై అవిశ్వాసం కోసం జిల్లా కలెక్టర్ ను వార్డు కౌన్సిలర్లు కలిసి వినతిపత్రం అందించిన విషయం మరువక ముందే.... మండల పరిధిలోని చిమిరియాల సొసైటీ చైర్మెన్‌పై అవిశ్వాసం పెట్టనున్నారు.9 మంది డైరెక్టర్లు సూర్యాపేట జిల్లా కోపరేటివ్ అధికారి శ్రీధర్‌ను కలిసి అవిశ్వాస తీర్మాన కాపీని అందజేశారు.సొసైటీలో మొత్తం 13 మంది డైరెక్టర్లు ఉండగా 9 మంది సంతకాలు పెట్టారు. ఇదే తరహాలో కోదాడ సొసైటీ చైర్మెన్‌పై, ఎంపీపీపై అవిశ్వాసం పెట్టడానికి నాయకులు పావులు కదుపుతున్నారు.



ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

నవతెలంగాణ-నాగారం

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని తుంగతుర్తి నియోజకవర్గశాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో అభయహస్తం పేరిట ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు దరఖాస్తులను ప్రజలకు పంపిణీ చేసి మాట్లాడారు.ప్రజలందరూ 6 గ్యారంటీలు పొందాలి అంటే అభయహస్తం ప్రజా పాలన దరఖాస్తులను నింపి అధికారులకు అందజేయాలని సూచించారు.ఏమైనా ప్రజలకు సందేహం ఉంటే అధికారులను సమాచారం అడిగి తెలుసుకొని నివృత్తి చేసుకోవాలన్నారు. అధికారులు ప్రజలకు సహకరించాలని కోరారు.మంచినీటి సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ పీడీ కిరణ్‌కుమార్, ఎంపీపీ కూరంమణి వెంకన్న,పీఆర్ ఈఈ వెంకటేశ్వర్లు, డీఈ కొండయ్య తహసీల్దార్ బ్రహ్మయ్య, డీటీ షాహినిబేగం పాల్గొన్నారు.



సన్నిధానంలో ప్రతిరోజు స్వాములకు అన్నదానం

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని హుజూర్‌నగర్ రోడ్డులో గల గాలి రమేశ్‌నాయుడు బ్రదర్స్ సన్నిధానంలో అయ్యప్ప స్వాములకు పదేండ్లుగా నిర్వాహకులు గాలి శ్రీనివాస్ నాయుడు అన్నదానం నిర్వహిస్తున్నారు.కాగా శుక్రవారం దాత కందికొండ మోహన్ సన్నిధానంలో స్వాములకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో సీతారాం సింగ్,గురుస్వామి రంగారావు పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్‌ను కలిసిన ప్రో కబడ్డీ ప్లేయర్

నవతెలంగాణ-తుంగతుర్తి

డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ ప్రభుత్వ విప్‌గా నియామకం కావడాన్ని హర్షిస్తూ శుక్రవారం ప్రో కబడ్డీ ప్లేయర్ తోట సురేష్,తుంగతుర్తి పీఏసీఎస్ డైరెక్టర్ పులుగుజ్జ యాకయ్య,సీనియర్ రాజకీయ నాయకులు గాజుల రవి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడారు. ఎల్లప్పుడూ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ,పేద బడుగు,బలహీన వర్గాలకు చేయూతనందిస్తూ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికై ప్రణాళికాబద్ధంగా పనిచేస్తానని సూచించారు.



'జనవరి 8 నుండి గోదావరి జలాలందిస్తాం'

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎస్

జనవరి 8 నుండి ఆరుతడి పంటలకు గోదావరి జలాలు అందిస్తామని ఇరిగేషన్ డీఈ నగేశ్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఎస్సారెస్పీ కాల్వ ద్వారా వచ్చే గోదావరి జిల్లాలు సూర్యాపేట నియోజకవర్గంలో ఆరుతడి పంటకు మాత్రమే మార్చి వరకు ఇస్తామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ పిల్లర్ కుంగిన కారణంగా యాసంగి సాగుకు చివరి భూములకు ఆరుతడి పంటలకు మాత్రమే నీరిస్తామని, రైతులు వినియోగించుకోవాలన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఆర్డీఓ సూర్యనారాయణ

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రభుత్వ అందించే సంక్షేమపథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీఓ సూర్యనారాయణ అన్నారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా తమ్మర మూడవవార్డులో 6 గ్యారంటీల సంక్షేమ పథకాలకు స్థానిక కౌన్సిలర్లు సామినేనినరేష్, సామినేని. ప్రమీలతో కలిసి వార్డు ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా కార్యచరణ రూపొందించడం అభినందనీయమన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్, విద్యుత్ ఏఈ మల్లెల శ్రీనివాస్, అనంతగిరి ఎస్సై అనిల్‌కుమార్ స్థానికులు బొల్లు ప్రసాద్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పరామర్శ

నవతెలంగాణ-చివ్వెంల

బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్త పొనుగోటి కమలాకాంత్ ఇటీవల అకాలమరణం చెందడంతో ఎమ్మెల్యే మంత్రి జగదీశ్‌రెడ్డి శుక్రవారం చందుపట్ల గ్రామంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్,పీఏసీఎస్ చైర్మెన్ మారినేని సుధీర్‌రావు, సర్పంచ్ బోయిలకృష్ణ, ధరావత్ బాబు నాయక్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు శిగ వీరస్వామి, కోడికృష్ణ,పార్టీ సీనియర్ నాయకులు కలగాని వెంకన్న, శిగ శ్రీను,గుద్దేటి వెంకన్న (చిన్న),కోడి శోభన్‌బాబు, కోడి నారాయణ, శ్రీశైలం, బోయిల సురేందర్, చెరుకు నగేష్, పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీల అమలుకు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-నేరేడుచర్ల

కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలనలో భాగంగా 6 గ్యారంటీల అమలు కొరకు గత గురువారం నుండి చేపట్టిన దరఖాస్తుల సేకరణ కార్యక్రమాన్ని మున్సిపల్ పరిధిలోని శుక్రవారం నాలుగవ, ఐదవ, ఆరో వార్డ్ నందు ప్రారంభించారు. ప్రజలు పెద్ద ఎత్తున హాజరై దరఖాస్తులను అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ ఆర్డీఓ ఎస్.జగదీశ్వర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ చందమల్ల జయబాబు, కమిషనర్ నీలికొండ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు కొనతం చిన్న వెంకటరెడ్డి, రణపంగ నాగయ్య , అలక సరిత, తాళ్లూరి సాయిరాం, లలిత, బచ్చలకూరి ప్రకాష్, మేనేజర్ అశోక్‌రెడ్డి, కార్యాలయ అధికారులు పాల్గొన్నారు.

నూతన గృహప్రవేశ కార్యక్రమంలో మాజీ మంత్రి

నవతెలంగాణ-చివ్వెంల

వట్టి ఖమ్మంపహాడ్‌లో కాంగ్రెస్‌కు చెందిన నాల్గో వార్డుసభ్యులు వీరబోయిన సువర్ణ సైదులుయాదవ్ నూతన గృహప్రవేశానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డిని, రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డిహాజరై శుక్రవారం కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ధరావత్ వీరన్ననాయక్, బ్లాక్ కాంగ్రెస్ మండలఅధ్యక్షులు వేములపల్లి వాసుదేవరావు,మండల బీసీ డిపార్ట్మెంట్ అధ్యక్షులు యల్కపల్లి వెంకన్న,కాంగ్రెస్ మండల నాయకులు సోమిరెడ్డి,యల్కపల్లి సైదులు,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గోగుల ఈదయ్య,మండల సోషల్ మీడియా డిపార్ట్మెంట్ కోఆర్డినేటర్ వీరబోయిన మహేష్‌యాదవ్ పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం 1,3,4,5,14వ వార్డులలో లలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీల ప్రజా పాలన దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను, ఒకటో వార్డు కౌన్సిలర్ భాస్కర్ నాయక్, నాలుగో వార్డ్ కౌన్సిలర్ బత్తుల శ్రీనివాస్ మాట్లాడారు.ప్రభుత్వ పాలనను ప్రజలకు చేరువ చేసి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ది చేకూర్చడమే లక్ష్యంగా అధికారులచే దరఖాస్తులను ప్రజలకు అందజేశామన్నారు.ఈ కార్యక్రమంలో తిరుమలగిరి ఎస్సై వై.ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు సుంకరి జనార్దన్, కందుకూరి లక్ష్మయ్య, గంట అమరేందర్‌రెడ్డి, పేరాల వీరేష్, రాపాక సోమేష్, పత్తేపురం సుధాకర్, దిలీప్, తిరుమణి యాదగిరి,హీరూ నాయక్ పాల్గొన్నారు.



వృద్ధాప్యాన్ని సంతోషంగా గడపాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

సమస్యలను మరిచిపోయి సంతోషంగా గడిపేందుకు సామూహిక పుట్టినరోజు వేడుకలు ఎంతగానో ఉపయోగపడతాయని విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక పెన్షనర్స్ భవన్‌లో డిసెంబర్ నెలలో జరుపుకునే విశ్రాంత ఉద్యోగుల పుట్టినరోజు వేడుకలను సామూహికంగా కేక్ కట్ చేసి ఘనంగా జరిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య మాట్లాడుతూ ఆనందంగా, సంతోషంగా ఉంటేనే ఆరోగ్యానికి మంచిదన్నారు. ప్రేమ, ఆప్యాయత,అనురాగాలు కొరవడిన ఈ రోజుల్లో వృద్ధాప్యంలో సంతోషంగా గడిపేందుకు ఇటువంటి సామూహిక పుట్టినరోజు వేడుకలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.అనంతరం పుట్టినరోజు జరుపుకుంటున్న వారిని శాలువా, మెమెంటోతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి వై.లక్ష్మీనర్సయ్య, జిల్లా కార్యదర్శి బొల్లు రాంబాబు,చిగురుపాటి వరప్రసాద్‌రావు, వెంకటేశ్వరరావు, భ్రమరాంబ, పందిరిరఘువరప్రసాద్, కెమిస్ట్రీ వెంకటేశ్వరరావు, అమృతారెడ్డి, గడ్డం నర్సయ్య, హమీద్‌ఖాన్ పాల్గొన్నారు.

మధ్యాహ్నం భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-గరిడేపల్లి

మండల కేంద్రంలోని మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీసులో సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు ఎస్‌కె.యాకుబ్, వట్టెపుసైదులు మాట్లాడారు.మధ్యాహ్న భోజన కార్మికులు వారి సమస్యలు పరిష్కరించాలన్నారు. కార్మికులకు గుడ్డుకు రూ.7 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక బడ్జెట్ ఇచ్చి కనీస వేతనం రూ.18 వేలివ్వాలని కోరారు.పీఎఫ్,ఈఎస్ఐ ,గుర్తింపుకార్డులు, వంటషెడ్లు, డ్రెస్సులు,జీతాలు ఆరునెలల నుండి అందక ఇబ్బందులు పడుతున్నారన్నారు.వినతిపత్రం అందజేసిన వారిలో ఈ వెంకటరమణ, లలితమ్మ, పద్మ, లక్ష్మి, వెంకటమ్మ సీతమ్మ నాగమ్మ, నాగమణి తదిరులు ఉన్నారు.

'ప్రజల ముంగిటకే సంక్షేమ పథకాలు'

నవతెలంగాణ-పాలకవీడు

ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రజల ముంగిటికే సంక్షేమ పథకాలను తీసుకువస్తుందని ఎంపీపీ భూక్యాగోపాల్, జెడ్పీటీసీ మాలోత్ బుజ్జి మోతిలాల్ అన్నారు. శుక్రవారం మండలంలోని రోళ్ళవారిగూడెం గ్రామంలో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి నల్లగొండ పార్లమెంట్ సభ్యులుగా ఉన్న సమయంలో మంజూరైన రూ 4 లక్షల నిధులతో చేపట్టిన సీసీరోడ్డు పనులను ప్రారంభించారు. అహంకారపూరిత బిఆర్ఎస్ పార్టీకి , ఆ పార్టీ ఎమ్మెల్యేలకు ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికలలో ప్రజలు సరైన బుద్ధి చెప్పారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బోయబోయిన వెంకటరమణ, ఉపసర్పంచ్ రావుల కోటయ్య, ఎంపీటీసీ దొంగల వెంకటయ్య, నాయకులు గుత్తికొండ భూపాల్‌రెడ్డి, ఎస్‌కె రాజ్ బడే, హిమాం సాహెబ్, చిలకా బాబు, సురభి సైదులు, కాకునూరి నాగయ్య మేడారపు శ్రీను, పోరెడ్డి సైదిరెడ్డి, జాన్‌రెడ్డి, చిన్ననర్సిరెడ్డి, నాగుల్‌మీరా, ఎస్‌కె.లాలు, తదితరులు పాల్గొన్నారు.



ఆరు గ్యారంటీల పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-చివ్వెంల

రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన అభయహస్తం ఆరు గ్యారంటీల పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఎండబ్ల్యూఓ జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తహసీల్దార్ టీం మోదిన్‌పురం,తిమ్మాపురం,ఎంపీడీఓ టీం జయరాంగుడి తండా,పిల్లల జగ్గుతండాలలో ప్రజా పాలన కార్యక్రమం ప్రారంభించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.అనంతరం అధికారులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అభయ హస్తం ప్రజాపాలన పేరిట రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములై సకాలంలో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. పలు కార్యక్రమాలలో స్పెషల్ ఆఫీసర్ సత్యనారాయణ, తహ సీల్దార్ రంగారావు,ఎంపీడీవో లక్ష్మిసర్పంచు లు హాలవత్ సుశీల పంతులు,నంద్యాల జనార్ధన్‌రెడ్డి, ధరావత్ ఉపేంద్రవీరన్న, జాల మానస జైరాం, ఎంపీటీసీ నూకల రేణుక రమేష్,ఎంపీఓ గోపి ఏపీవో ఇరుగు నాగయ్య, మండల వ్యవసాయ అధికారి ఆశాకుమారి, డిప్యూటీ తహసిల్దార్ ఝాన్సీ, ఏఈ మల్లయ్య, ఆర్ఐలు రామారావు, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.



పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఏసీపీ శివరాం రెడ్డి

నవతెలంగాణ - రాజపేట



రాజపేటలోని పోలీస్ స్టేషన్‌ను గురువారం రాత్రి యాదగిరిగుట్ట ఏసీపీ శివరాం రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లోని వార్షిక కేసులను అడిగి తెలుసుకుని రికార్డులను పరిశీలించారు. కేసుల వివరాలను మండలంలోని గ్రామాలలో శాంతి భద్రతల గూర్చి ఎస్సై సుధాకర్ రెడ్డి ఇతర పోలీసు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు.

ఎనగండి తండాలో దివీస్ చేయుత

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్



చౌటుప్పల్ మండలం పీపల్ పహాడ్,ఎనగండి తండాలో జిల్లా మండల పరిషత్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు డాక్టర్ జయంత్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బ్యాగులు,పాదరక్షలు సర్పంచ్ చీర్క రాణిరంగారెడ్డి చేతుల మీదగ అందజేశారు.రాణిరంగారెడ్డి మాట్లాడుతూ దివీస్ అందజేస్తున్న సి ఎస్ ఆర్ నిధులను గ్రామాలకు ఎంతో ఉపయోగపడుతున్నా యని అన్నారు. దివీస్ సిఎస్ఆర్ ఇన్‌చార్జి వల్లూరి వెంకటరాజు,సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

ప్రజలకు అందుబాటులో బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎల్బీనగర్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ సాయి శ్రీ అన్నారు. హయత్ నగర్ పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకును శుక్రవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. బ్యాంకు అందిస్తున్న సేవలు అన్నింటిని హయత్ నగర్ పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బ్యాంకు చైర్మెన్‌కర్నాటి వెంకట బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ కార్పొరేట్ బ్యాంకులకు ధీటుగా బ్యాంకు సేవలు అందిస్తున్నామని తెలిపారు పోచంపల్లిలో పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ప్రారంభించి ప్రజలకు రైతులకు విస్తృత సేవలు అందించి బ్యాంచీలు ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎల్ఎన్ఎస్ బ్యాంక్ చైర్మెన్ మందాడి వెంకటరెడ్డి గాయత్రి బ్యాంకు సిఓ వనముల శ్రీనివాస్ బ్యాంక్ వైస్‌చైర్మెన్‌సూరపల్లి రమేష్ డైరెక్టర్లు సీత దామోదర్ భోగ విజయ్ కుమార్ చిక్క కృష్ణ పున్న లక్ష్మీనారాయణ కొండమడుగు ఎల్ల స్వామి కడవేరు కవిత పిల్లల మరి అర్చన రాపోలు వేణు బిట్టు భాస్కర్ మాజీ చైర్మెన్లు సితారినాదు కర్నాటి పాండు శ్రీనివాస్ సీతా దామోదర్ మేనేజర్ తూర్పు చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధిపై ...

అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



యాదాద్రి దేవాలయ అభివృద్ధి పై అఖిలపక్ష రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ అన్నారు. శుక్రవారం యాదగిరిగుట్ట మండల కేంద్రంలో ఆ పార్టీ పట్టణ కమిటీ సమావేశం ఎస్.కె లతీఫ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదాద్రి ఆలయ అభివృద్ధి పట్ల రాజకీయ పార్టీలకు కానీ స్థానికులకు కానీ విలేకరులకు కానీ ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అభివృద్ధి పేరుతో అనేక అవకతవకలకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో జరిగిన అవకతవకల పైన సమగ్రంగా విచారణ చేపట్టి అఖిలపక్ష సమావేశం నిర్వహించి తెలియజేయాలన్నారు. ఆటో కార్మికులకు గుట్టపైకి వెళ్లేందుకు అనుమతులు ఇవ్వాలన్నారు. స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన అన్ని సంక్షేమ పథకాలను అమలు చేయాలన్నారు. ప్రజా పాలన పేరుతో గ్రామసభలలో దరఖాస్తులు ప్రజలకు సక్రమంగా అందజేయడం లేదన్నారు. ప్రజలందరికీ దరఖాస్తులు అందజేయాలని సూచించారు. బస్వాపురం రిజర్వాయర్ వల్ల భూమి కోల్పోయిన నిర్వాసితులకు డబ్బులు వెంటనే చెల్లించాలన్నారు. అదేవిధంగా బస్వాపురం రిజర్వాయర్ పనులు పూర్తిచేసి సాగు, తాగు నీరు అందించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం గంధ మల్లను రిజర్వాయర్ చేపట్టడం పట్ల నిర్లక్ష్యం చేశారని ఆయన అన్నారు యుద్ధ ప్రాతిపదికన గంధ మల్లను రిజర్వాయర్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నర్సింహులు ,జిల్లా కమిటీ సభ్యులు బబ్బురి పోశెట్టి ,నాయకులు నూకల భాస్కర్ రెడ్డి ఒంటేరు పెంటారెడ్డి, పేరబోయిన నరసింహ, బండి రెడ్డి ఈశ్వర్ రెడ్డి, నల్ల మల్లయ్య పాల్గొన్నారు.



సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వేముల

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని సిరిపురం గ్రామంలో పది లక్షల రూపాయల నిధులతో నిర్మించనున్న రెండు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం గత పదిహేనుల కాలంలో విపరీతమైన అప్పులు చేసి ప్రజాధనాన్ని దుబారా చేశారని, ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, ఎన్నికల ముందు ఓట్ల కోసం నిధుల మంజూరు, ప్రొసీడింగ్స్ లేకుండానే వివిధ సంఘాల భవనాల నిర్మాణాల కోసం శంకుస్థాపనలు చేసి ప్రజలను మభ్య పెట్టారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో అలా ఉండదని, ప్రజల వద్దకే పాలన వస్తుందని ప్రజలకు ఏం కావాలో వాటికి సంబంధించిన అన్ని దరఖాస్తులను తీసుకొని సంక్షేమాన్ని అందిస్తామని ఆయన తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులను, అమరుల కుటుంబాలను ఆదుకుంటుందని ఆయన తెలిపారు. స్థానిక సర్పంచ్ అప్పం లక్ష్మీనర్సు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో తహసిల్దార్ లాల్ బహదూర్ జెడ్పిటిసి పున్న లక్ష్మీ జగన్మోహన్, ఎంపీటీసీ బడుగు రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, నాయకులు రాపోలు నరసింహ, జింకల ప్రభాకర్, అప్పం రామేశ్వరం, పున్న రమేష్, సిరిగిరెడ్డి నర్సిరెడ్డి, నల్ల వెంకటరెడ్డి, గోయల్, రాపోలు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ప్రజా పాలన కార్యక్రమం

నవతెలంగాణ -యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట మండలం రామాజీపేట శుక్రవారం, అభయాహస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు. ఆరు గ్యారెంటీకోసం ప్రజల దరఖాస్తులు సేకరించి ప్రతి లబ్ది దారులకు న్యాయం జరుగుతుందని బీర్ల ఐలయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపి చీర శ్రీశైలం,జడ్పీటీసీ అనురాధ బీరయ్య, సర్పంచ్ తిరుమల రమేష్, ఎంపీటీసీ పోషయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కుండే సిద్ధులు, డిసిసిబి డైరెక్టర్ మొగిలిపాక రామచందర్, ఎమ్మార్వో వెంకటేశ్వర్లు, ఆర్ ఐ విజయ సింహ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిరూరల్ : మండలంలోని చందుపట్ల,



భువనగిరిరూరల్

వీరవెల్లి, ముస్తాలపల్లి గ్రామంలో పరిపాలన ప్రజా పరిపాలన కార్యక్రమం రెండవ రోజు కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భువనగిరి ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్ హాజరై, మాట్లాడారు. అర్హులైన వారందరికీ పెన్షన్, నూతన రేషన్ కార్డులు, ఇల్లు కట్టుకోవడానికి ప్రభుత్వం ఆర్థిక సహకారం అందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో భువనగిరి జెడ్పిటిసి సుబ్బూర్ బీరు మల్లయ్య, ఆయా గ్రామాల సర్పంచులు చిన్నం పాండు, తంగెలపల్లి కల్పనా శ్రీనివాస చారి, గంటపాక యాదగిరి, ఎంపీటీసీలు బొక్క కొండల రెడ్డి, కంచి లలిత మల్లయ్య, భువనగిరి ఎంపీడీవో నరేందర్ రెడ్డి, తహసీల్దార్ అంజిరెడ్డి, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

చౌటుప్పల్‌రూరల్ :మండలంలోని మసీదుగూడెం, ధర్మోజిగూడెం పెద్ద కొండూరు, ఆరెగూడెం గ్రామాల్లో రెండో రోజు శుక్రవారం ఎంపీడీఓ సందీప్‌కుమార్, తహసీల్దార్ శివకోటి హరిశ్‌కృష్ణ అభయహస్తం దరఖాస్తులను స్వీకరించారు. మసీదు గూడెంలో 215 ,ధర్మోజిగూడెంలో 262, పెద్ద కొండూరులో 208, ఆరెగూడెంలో 302 దరఖాస్తులను ప్రజా పాలనలో వివిధ కౌంటర్లలో అందజేశారు..ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు రోజుల నుండి ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారుఈ కార్యక్రమంలో సర్పంచులు రమేష్ గౌడ్,భూపాల్ రెడ్డి,లావణ్య,మునగాల ప్రభాకర్ రెడ్డి ఎంపీటీసీ బద్దం కొండల్ రెడ్డి,జెల్ల పార్వతమ్మ వ్యవసాయ అధికారి నాగరాజు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్.దేవేందర్ పాల్గొన్నారు.

రాజాపేట :ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన రాజపేట మండలంలో శుక్రవారం రఘునాథపురం రాజపేట గ్రామాలలో నిర్వహించారు. ఆర్ గ్యారంటీల పథకాల మంజూరి కోసం రెండు గ్రామాల నుండి 1200 కు పైగా దరఖాస్తులు ప్రజల నుంచి వచ్చాయి రాజాపేటలో ఎంపీవో దినకర్, ఎంపిపి గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, ఏవో మాధవి, సర్పంచ్ ఆడేపు ఈశ్వరమ్మ శ్రీశైలం, నాయబ్ తాసిల్దార్ వెంకటేశ్వర్ రెడ్డి ఇతర అధికారులు వివరించారు. 10 కౌంటర్లను ఏర్పాటు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నారు. విద్యుత్ శాఖ తరపున నర్సింలు, రాజపేట గ్రామపంచాయతీ కార్యదర్శి రేకులపల్లి భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

దరఖాస్తు ఫారం క్షుణ్ణంగా పరిశీలించి పూరించాలి జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ

ఆలేరుటౌన్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రవేశపెట్టనున్న 6 గ్యారెంటీ పథకాల అర్హత పొందేందుకు దరఖాస్తు ఫారం ను క్షుణ్ణంగా పరిశీలించి,లబ్ధిదారులు పూరించాలని అర్హత పొందాలని జిల్లా వ్యవసాయ అధికారిని అనురాధ , డిఎల్ పిఓ కొమ్మగాని యాదగిరి అన్నారు. ప్రజా పాలన లో భాగంగా శుక్రవారం ఆలేరు మండలం గుండ్లగూడెం, కందిగడ్డ తండా గ్రామాలలో లబ్ధిదారులను ఉద్దేశించి వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆరు గ్యారంటీలను అమలు చేయుటలో భాగంగా, ప్రజా పాలన కార్యక్రమం ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు,మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకునిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో, జ్ఞాన ప్రకాష్‌రావు, ఎంపీఓ, ఎంఎ సలీం, గ్రామ సర్పంచులు ఎసి రెడ్డి మహేందర్‌రెడ్డి, కేతావత్ సుజాత వీరయ్య నాయక్, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ఆలేరు పట్టణకేంద్రంలోదరఖాస్తులు అధికారులు స్వీకరించారు. 1వ వార్డులో ఆర్ అండ్ బి కార్యాలయం ఆవరణలో , 2వ వార్డులో సాయి గూడెం కచ్చిరు దగ్గర,



ఆలేరుటౌన్

3వ వార్డులో డాక్టర్ ప్రభాకర్ హాస్పిటల్ పక్కన, 4వ వార్డులో ఆర్యవైశ్య భవనం శివాలయం దగ్గర , 5వ వార్డులో పద్మశాలి సంఘం క్రాంతి నగర్ దగ్గర, 6వ వార్డులో బహదూర్ పెట్ వార్డు ఆఫీసులో, 7వ వార్డులో గౌడ సంఘం మంతపురి రోడ్డు కు, 8వ వార్డులో వినాయక మండపం దగ్గర, 9వ వార్డులో పోచమ్మ టెంపుల్ ఎస్సీ కమ్యూనిటీ హాల్ దగ్గర, 10వ వార్డులో ఎస్సీ కాలనీ స్కూల్ దగ్గర, 11వ వార్డు లో మున్నూరు కాపు సంఘం దగ్గర, మరియు 12వ వార్డులో రంగనాయకులు స్వామి. టెంపుల్ దగ్గర. గ్రామసభలు నిర్వహించారు దరఖాస్తులు దారుల వద్ద నుండి పూరించిన పత్రాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, కమిషనర్ చక్రపాణి పాల్గొన్నారు.

6గ్యారంటీ పథకాల అమలుకు ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎగ్గిడి శ్రీశైలం అన్నారు. ఆలేరు పట్టణంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలైన ఆరు గ్యారెంటీ పథకాల విజయవంతం కోసం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. దరఖాస్తులు నింపే క్రమంలో తప్పులు లేకుండా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎగిడి ఉప్పలయ్య, ఎగిడి అబ్బులు,పాము అనిత, దడిగ అనిల్, భోగ సంతోష్, మాచర్ల నరసింహులు, అంగన్వాడి టీచర్ ఫాతిమా, మంగళంపల్లి నాగరాజు పాల్గొన్నారు.

6గ్యారంటీ పథకాల గడువు పెంచాలి

నవతెలంగాణ-బొమ్మలరామారం



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనలో భాగంగా 6గ్యారంటీ పథకాలకు దరఖాస్తుల గడువు పెంచాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం ప్రభుత్వాన్ని కోరారు. 28 నుండి జనవరి 6 తేదీ వరకు మాత్రమే నిర్ణయించడం సరికాదని, నిరంతర కొనసాగించాలని అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పేదలకు కావలసిన 6గ్యారంటీలకు నిర్ణీత గడువు ప్రకటించడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని దరఖాస్తు ప్రక్రియను నిరంతరాయంగా కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మండల అధ్యక్షులు సల్ల బిక్షపతి, కేంసారం ఉపేందర్, మేకల సత్యనారాయణ, బంగారు మల్లయ్య లక్ష్మణ్, వత్య సువాలీ, బాల్య పాల్గొన్నారు.

భూములను రక్షించాలని వినతి

నవతెలంగాణ- సంస్థాన్ నారాయణపురం

మండలంలోని రాచకొండలో గల ప్రభుత్వ, దేవాలయ, అటవీశాఖ, అసైన్మెంట్, సీలింగ్ భూములను అక్రమార్కుల నుంచి కాపాడాలని కోరుతూ కాంగ్రెస్ ఎస్టీ సెల్ నాయకులు శుక్రవారం ప్రగతి భవన్ లో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో వినతి పత్రం అందజేశారు. రాచకొండలోని సర్వేనెంబర్ 32 నుంచి 273 వరకు వివిధ సర్వే నెంబర్లలో ప్రభుత్వ, అసైన్మెంట్, అటవీశాఖ ,దేవాదాయ శాఖ, సీలింగ్ భూములు ఉన్నాయన్నారు. ఈ భూములను కొంతమంది అక్రమార్కులు కబ్జాలు పెట్టి అక్రమ పద్ధతుల ద్వారా అమ్ముకుంటున్నారన్నారు.పేదలకు ఉపయోగపడేందుకు ఈ భూములను రక్షించాలని కోరారు. భూములపై సమగ్ర విచారణ జరిపించి ఈ ప్రాంత ప్రజలకు న్యాయం చేయాలని కోరారు.

చిత్తశుద్ధితో 6గ్యారంటీలు అమలు

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఆర్ గ్యారంటీ పథకాల అమలు చిత్తశుద్ధితో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పనిచేస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె సోమిరెడ్డి అన్నారు. మండలంలోని కొలనుపాక గ్రామంలో శుక్రవారం మాట్లాడుతూ ప్రజా పాలన ద్వారా అభివృద్ధి శరవేగంగా జరిగేందుకు ప్రభుత్వం పథకాలు ప్రజలకు చేరువ చేసేందుకు సమన్వయంతో అధికారులతో ప్రణాళిక రూపొందిస్తుందన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు వివిధ శాఖల అధికారుల ప్రజల వద్దకు వస్తున్నారని పేర్కొన్నారు.

ఆలేటి మల్లేశం సేవలు ప్రశంసనీయం

నవతెలంగాణ -ఆలేరుటౌన్



టీడీపీ మాజీ నాయకులు ఆలేటి మల్లేశం, రజక సంఘంకి చేసిన సేవలు ప్రశంసనీయమని ఈదమ్మ గుడి చైర్మెన్ ఆలేటి ఎల్లయ్య అన్నారు.శుక్రవారం ఆలేరు రజక సంఘం ఆధ్వర్యంలో ఆలేటి మల్లేశం ద్వితీయ వర్ధంతి సందర్భంగా స్థానిక చాకలిఐలమ్మ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రజక సంఘం అభివృద్ధికి మల్లేశం చేసిన సేవలు వెలకట్టలేనివన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేటి రమేష్, ఆలేటి బాలకిషన్, ఆలేటి మైసయ్య, ఆలేటి నరసింహులు, ఆలేటి అజయ్, ఆలేటి రవి, ఆలేటి రమేష్, ఆలేటి ఎలేందర్, ఆలేటి పాండు, ఆలేటి మల్లేష్, ఆలేటి సంతోష్ , ఆలేటి చిన్న సంతోష్, ఆలేటి మల్లేష్ పాల్గొన్నారు.

పైపు లైన్ మంజూరు చేయాలని వినతి

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట మండల ప్రజా పరిషత్ సమావేశంలో శుక్రవారం, పెద్ద కందుకూరు గ్రామంలో చాలా సంవత్సరాల నుండి మంచినీటి సమస్య ఉన్నదని సమస్యను పరిష్కరించేందుకు పైపులైన్ ఏర్పాటు చేయాలని కోరుతూ పెద్దకందుకూరు సర్పంచ్ భీమగాని రాములు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు వినతి పత్రం అందజేశారు. బావి నుండి నీటిని సరఫరా చేసేందుకు పైప్ లైన్, విద్యుత్ మోటారు మంజూరు చేయించాలని కోరారు.

రైతు బంధును వెంటనే విడుదల చేయాలి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

రైతులు పెట్టుబడి సహాయం కోసం ఎదురుచూస్తున్నారని వెంటనే రైతుబంధు డబ్బులు వేయాలని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి కోరారు. శుక్రవారం స్థానికంగా నిర్వహించిన ఆ పార్టీ మండల కర్యదర్శివర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టుకునే పరిస్థితి వచ్చిందన్నారు. రైతులు ఇప్పటికే నాట్లు వేశారు కానీ ప్రభుత్వం రైతులకి సహాయం ఇప్పటి వరకు అందించలేదన్నారు. వెంటనే రైతుల ఖాతాలో జామ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోట రామచంద్ర రెడ్డి, ప్రసాదం విష్ణు, మంచాల మధు పాల్గొన్నారు.

బిల్లులు విడుదల చేయాలని వినతి

నవతెలంగాణ-రాజాపేట



బిల్లులు విడుదల చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం గురుకులాల జాయింట్ సెక్రెటరీ శారదకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఐదు నెలలుగా గురుకుల పాఠశాలలో పని చేస్తున్న అన్ని రకాల కాంట్రాక్టర్స్ అందరికీ ఇప్పటివరకు బిల్స్ రాలేదన్నారు. ఈ నెలలో బిల్స్ రాకపోతే జనవరి నుంచి బంద్ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సింహచారి, సామర్ల జగన్, దుర్గని శ్రీను, ఎర్రోళ్ల శీను., నర్సింగరావు, కె.యాదగిరి, పి.ప్రవీణ్ కుమార్, శ్రీనివాస చారి, మరోజ్ స్వప్న, సాయిలు, జగన్నాథ్ పాల్గొన్నారు.

బైపాస్ రోడ్డుకు మూడు సర్కిల్స్ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్



యాదగిరిగుట్ట నుండి తుర్కపల్లి రోడ్డు మల్లపురానికి వచ్చే బైపాస్ రోడ్డుకు రోడ్డు ప్రమాదాలు జరగకుండా మూడు సర్కిల్స్ ఏర్పాటు చేయాలని శుక్రవారం, ఎంపిటిసి కర్రే విజయ వీరయ్య మండల ప్రజా పరిషత్ యాదగిరిగుట్ట సమావేశంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు వినతి పత్రం అందజేశారు. గౌరయపెల్లి నుండి దాతరపల్లి వరకు డాంబర్ రోడ్డు వేయాలని, మల్లాపురం గ్రామంలో మంజూరైన మెడికల్ కాలేజీ ని మల్లాపురం లోనే నిర్మించాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు

నవతెలంగాణ-భువనగిరి



ద్విచక్రవాహనాన్ని బస్సు ఢీ కొట్టడంతో ఇద్దరికి తీవ్రగాలైన సంఘటన భువనగిరి-చిట్యాల ప్రధాన రహదారిపై శుక్రవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భువనగిరి నుండి తొక్కాపూరం వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనంపై ముఖేష్ కుమార్, రంజన్ కుమార్ పట్టణ పరిధిలోని ఓ కంపెనీలో డ్యూటీ కి వెళుండగా చిట్యాల నుండి భువనగిరికి వస్తున్న ఓ బస్సు నలగొండ రోడ్డు డాబాల వద్దకు రాగానే ఢీ కొట్టింది.ఈ ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. వారిని 108 వాహనంలో భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పట్టణ పోలీసులు ప్రమాదానికి జరిగిన కారణాలను తెలుసుకొని కేసు నమోదు చేసుకుని వాహనాలను రెండింటిని పట్టణ పోలీస్ స్టేషన్‌ఖు తరలించారు.


అందరం కలిసి బాధ్యతతో ప్రజాసేవ చేద్దాం

- అందరి గౌరవాన్ని, హక్కులను కాపాడుతా
- నిధులకు నోచుకోని ఎంపీటీసీలకు పార్టీల రహితంగా నిధులు ఇస్తా
- మండల పరిషత్ నిధుల దుర్వినియోగం పై విచారణ జరిపిస్తా
- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-రామన్నపేట




గతంలో కాకుండా అధికారులు ప్రజాప్రతినిధులు అందరం కలిసి బాధ్యతతో ప్రజా సేవ చేయాలని, అన్ని ప్రాంతాలను సమంగా అభివృద్ధి చెందేలా ఉండాలని ఎమ్మెల్యే వేముల వీరేశం సూచించారు. శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి అధ్యక్షతన నిర్వహించారు. సభ ప్రారంభంలోనే ఎంపీటీసీలు ఎండి రెహాన్, బడుగు రమేష్, మాడూరి జ్యోతి రామచంద్రరావు గత నాలుగేండ్లుగా అనేక సమస్యలు ఎదుర్కొన్నామని, తమ ప్రాంతానికి వచ్చే నిధులు తకు ఇవ్వకుండా ఎంపీపీ తన ఇష్టానుసారంగా వినియోగించుకున్నారని తీర్మానం, ప్రొసిడింగ్ లేకుండానే నిధులను వినియోగించారని వారు ఆరోపించారు. ప్రతి సమయంలోనూ తమను వాడుకొని మోసం చేశారని, వీరేశం మనుషులమంటూ అవమానపాలు చేశారని వారు సభలో తమ ఆవేదన వ్యక్తం చేశారు. నిధుల లెక్కలు చెప్పాలని ఎంపీడీవో, ఎంపీపీ లను నిలదీశారు. రామన్నపేట సర్పంచ్ గోదాసు శిరీష పృథ్వీరాజ్ మాట్లాడుతూపట్టణంలో అభివృద్ధి పనులు చేస్తూ తమను భాగస్వాములు చేయలేదని ఎమ్మెల్యే అండ చూసుకొని అవమానించారని, తనను సస్పెండ్ చేయడానికి సకల ప్రయత్నాలు చేశారని ఆరోపించారు. గ్రామ పంచాయతీ పుస్తకాలను రికార్డులను మండల పరిషత్ ఆధీనంలో పెట్టుకొని అక్రమంగా ధ్రువీకరణ పత్రాలను జారీ చేశారని, వీటిపై ఆనాటి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు కూడా చేశానని తెలిపారు. ఏమిటని ప్రశ్నిస్తే అడుగడుగునా ఇబ్బందులు పెట్టారన్నారు. సభకు హాజరైన స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఎంపీటీసీల సమస్యనువిని మండల పరిషత్తులో ఈ నాలుగేండ్లుగా నిధుల వినియోగం, ధ్రువీకరణ పత్రాలజారీ, తీర్మానాలు లేకుండా చేసిన పనులపై విచారణ జరిపిస్తానని తెలపడంతో సభ్యులు శాంతించారు. గతంలో నిధులు ఇవ్వని ఎంపీటీసీలకు పార్టీల రహితంగా ఐదు లక్షల చొప్పున నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ఇకనుండి గతం విషయాలను మర్చిపోయి అందరూ కలిసికట్టుగా పనిచేయాలన్నారు. ఎక్కడికక్కడ ప్రణాళికలు రూపొందించుకొని ప్రభుత్వ సంక్షేమ పథకాలను దిగ్విజయంగా అర్హులందరికీ అందేలా కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ పున్న లక్ష్మీ జగన్మోహన్, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, తహసీల్దార్ లాల్ బహదూర్, ఎంపీడీవో జలంధర్ రెడ్డి, సర్పంచులు గుత్త నరసింహారెడ్డి, అప్పం లక్ష్మీనర్సు యాదాసు కవిత యాదయ్య, కడమంచి సంధ్య స్వామి, చిల్లర కైలాసం, ముత్యాల సుజాత, సోమయ్య, ఉప్పు ప్రకాష్, ఎంపిటిసిలు తిమ్మాపురం మహేందర్ రెడ్డి, ఏనుగు పుష్పమ్మ, పూస బలమణి బాల నరసింహ, దోమల సతీష్, గొరిగె నరసింహ, వేమవరం సుధీర్ బాబు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రశాంత్ రెడ్డి, పిఆర్ఏఈ గాలయ్య, డాక్టర్ వీరన్న, అధికారులు తదితరులున్నారు.



5వతరగతిలో ప్రవేశంకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-రాజపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని నిర్వహిస్తున్న గురుకుల పాఠశాలలో ఎస్సీ ఎస్టీ బీసీ జనరల్ కేటగిరీలోని విద్యార్థులకు 2024 -25 విద్యా సంవత్సరం కోసం 5వ తరగతిలో ప్రవేశం కోసం దరఖాస్తులు అర్హులైన వారి నుండి కోరుతున్నట్లు ప్రిన్సిపాల్ నర్సింహాచార్యులు తెలిపారు. శుక్రవారం స్థానికంగా ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఫిబ్రవరి 11న ఎంపిక చేయబడిన పరీక్ష కేంద్రాలలో ఉదయం 11 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.. ఈనెల 6వతేదీ లోగా రూ.100 రుసుము చెల్లించి ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.



విశ్వనాథంకు సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం,కొలనుపాక గ్రామంలో స్నేహ యూత్ అసోసియేషన్ 1987-19 88 క్లాస్మేమెట్ బ్యాచ్ ఆధ్వర్యంలో చిన్ననాటి మిత్రులు బైరి విశ్వనాథం జర్నలిస్టుగా చేస్తున్న సేవలకు శుక్రవారం శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉపాధ్యాయుల సంఘం గుండాల మండలం అధ్యక్షులు అనంతారం గ్రామం హైస్కూల్ హెడ్మాస్టర్ వంగపీర రఘు, మారుపాక రాజిరెడ్డి, నంగునూరు సురేష్, పరుష బంగారయ్య, అబ్బసాని శ్రీశైలం, నర్సింలు పాల్గొన్నారు.

ఎన్నికల ఖర్చు నివేదికలను పరిశీలించిన వ్యయ పరిశీలకులు



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల ఎన్నికల ఖర్చు నివేదికలను ఎన్నికల వ్యయ పరిశీలకులు సతీష్ గురుమూర్తి, డిఎమ్.నిమ్జే, సంతోష్ కుమార్ లు పరిశీలించారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎలక్షన్ ఎక్సపెండిచర్ టీమ్ లకు సంబంధించిన అధికారులతో ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థుల ఖర్చులు, రి - కన్సిలేషన్, మొదలగు వాటిపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాల నివేదికలను సతీష్ గురుమూర్తి, నాగార్జునసాగర్, మిర్యాలగూడ నియోజకవర్గాల నివేదికలను డి.ఎం. నిమ్జే, నకిరేకల్, నల్గొండ నియోజకవర్గాల నివేదికలను సంతోష్ కుమార్ పరిశీలించి అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జే. శ్రీనివాస్, సూపర్ ఇంటెండెంట్ కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

హైలెవల్ కాస్‌వే బ్రిడ్జి సమస్యను పరిష్కరిస్తాం

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

మండలంలోని తక్కెళ్లపాడు గ్రామంలో నిర్మించిన హైలెవెల్ కాస్‌వే బ్రిడ్జి కుంగిపోయి ప్రమాదకరంగా ఉండడంతో శుక్రవారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం బ్రిడ్జిని నాణ్యతా, ప్రమాణాలకు అనుగుణంగా నిర్మించకపోవడంతో కుంగిపోయి ప్రమాదకరంగా మారిందన్నారు. గతంలో పలుమార్లు గ్రామస్థులు తన దృష్టికి తీసుకురాగా పరిశీలించానన్నారు.అధికారులతో చర్చించి నూతన బ్రిడ్జి నిర్మాణ పనులు చేపడ్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

3న సీపీఐ(ఎం) జిల్లా విస్తృతస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం



నవతెలంగాణ-చండూరు

జనవరి 3న నల్లగొండలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో నిర్వహించే సీపీఐ(ఎం) జిల్లా విస్తృస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం కోరారు. శుక్రవారం చండూరు మండల కేంద్రంలో ఆ పార్టీ మండల కమిటీ సమావేశం మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీ పథకాలను అమలు చేయాలన్నారు. గత ప్రభుత్వం హయాంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయక పోవడం వలన ప్రజలు బీఆర్ఎస్‌ను ఇంటికి పంపారన్నారు.పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేయాలని కోరారు. మునుగోడు ప్రాంత సమస్యలపై పోరాటం చేసేది కమ్యూనిస్టులే అన్నారు. రైతుబంధు, రుణమాఫీ, పింఛన్లు, రేషన్ కార్డులు, గృహలక్ష్మి లాంటి సంక్షేమ పథకాలు కాకుండా ఇతర సంక్షేమ పథకాలు కూడాపేద ప్రజలకు అందే విధంగా చూడాలని కోరారు. ఈ సమావేశానికి పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుజూలకంటి రంగారెడ్డి హాజరుకానున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో చండూరు మండల కార్యదర్శి మొగుదాల వెంకటేశం, సీనియర్ నాయకులు చిట్టి మల్ల లింగయ్య, మండల కమిటీ సభ్యులుకొత్తపల్లి నరసింహ, మహిళా సంఘం నాయకురాలు గౌసియా బేగం పాల్గొన్నారు.

ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

- ఆర్డీవో రవి



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ప్రజా పాలన కార్యక్రమాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నల్గొండ ఆర్డిఓ,నల్గొండ నియోజకవర్గ ప్రత్యేక అధికారి రవి తెలిపారు. శుక్రవారం నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలోని 26వ వార్డు గాంధీ పార్క్, 12వ వార్డు జేబీఎస్ స్కూల్లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమా లలో నల్లగొండ ఆర్డిఓ పాల్గొన్నారు. 12 వ వార్డ్ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ కందుకూరి వెంకటేశ్వర్లు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రభుత్వం అభయ హస్తం గ్యారెంటీలను అమలులో భాగంగా ప్రజాపాలన కార్యక్రమాలని చేపట్టి అభయహస్తం దరఖాస్తులను ప్రజల నుండి సేకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. సేకరించిన దరఖాస్తుల ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి ఐదు గ్యారంటీ లు అమలు చేయడం జరుగుతుందని ఆయన వివరించారు. ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణలో ముందుగా వృద్ధులు, దివ్యాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రజా పాలన కార్యక్రమానికి వచ్చే ప్రజలకు దరఖాస్తులను అందజేసి ఏ పథకానికి ఏ విధంగా లబ్ది జరుగుతుందో ప్రజలకు వివరించారు. పెన్షన్ కోసం చేయుత పథకం కింద వృద్ధులు, గీత కార్మికులు, వితంతు, చేనేత కార్మికులు ఒంటరి మహిళ మొదలుకు వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తులను పూరించేటప్పుడు విధిగా పనిచేసే సెల్ నెంబర్ మాత్రమే నమోదు చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమాలలో నల్గొండ మున్సిపల్ కమిషనర్ కందుకూరి వెంకటేశ్వర్లు, కనగల్ ఎంపీడీవో సోమసుందర్ రెడ్డి, ఎంపీపీ షేక్ పాషా, సర్పంచ్ హేమ నాయక్, 12 వార్డ్ కౌన్సిలర్ అభిమన్యు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

లైంగిక వేధింపులపై సమన్వయ సమావేశం



నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

జిల్లా కేంద్రంలోని సఖి సెంటర్ లో మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో బాలికల, మహిళల లైంగిక వేధింపులపై సమన్వయ సమావేశం, బాలల పరిరక్షణ విభాగం, పోలీస్ శాఖ, సఖి సిబ్బంది ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారిని కెవి. కృష్ణవేణి మాట్లాడుతూ గృహహింస చట్టం కేసులు, ఫాక్సో కేసులు , మహిళలకు, బాలికలకు సంబంధించిన ఏ విధమైన కేసులు వచ్చినా అన్ని శాఖల సమన్వయంతో ఒకే చోట సత్వర న్యాయం జరిగేలా కలిసి త్వరితగతిన పరిష్కార మార్గం చూపాలని తెలిపారు. బాధితులకు నమ్మకాన్ని పెంపొందించడం కోసం కలిసి పని చేయాలని తద్వారా వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించి వారికి సత్వర న్యాయం జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో బాల రక్ష కోఆర్డినేటర్ హరిత, జిల్లా బాలల పరిరక్షణ అధికారి గణేష్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ కృష్ణ, పోలీస్ సిబ్బంది, సఖి కౌన్సిలర్ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

- రాష్ట్ర కార్యదర్శి ఎం రాజశేఖర్ రెడ్డి



నవతెలంగాణ-నల్గొండటౌన్

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కాలమానిని టిఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో శుక్రవారం రాష్ట్ర కార్యదర్శి ఎం రాజశేఖర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఏడేళ్ళు గా పదోన్నతులు, నాలుగు ఏళ్ళుగా బదిలీలు లేక తీవ్ర ఆవేదనకు గురైతున్నారని వెంటనే షెడ్యూల్ విడుదల చేయాలని కోరారు. గత పది సంవత్సరాలుగా విద్యారంగం మీద సరైన సమీక్ష జరగలేదు ఇప్పటికైనా కొత్త ముఖ్యమంత్రి చొరవ తీసుకొని ప్రభుత్వ విద్యారంగ మరియు ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించి, రాష్ట్రంలోని పిల్లలందరికీ నాణ్యమైన విద్యను ఉచితంగా అందరికీ సమానంగా అందించుటకై సరైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎడ్ల సైదులు, పెరుమాళ్ళ వెంకటేశం, కోశాధికారి నర్రా శేఖర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యురాలు జి అరుణ, జిల్లా కార్యదర్శులు సిహెచ్ రామలింగయ్య, గేర నర్సింహ్మా, నలపరాజు వెంకన్న, ఆడిట్ కమిటీ సభ్యులు పగిళ్ళ సైదులు, అకాడమిక్ కన్వీనర్ పగిడిపాటి నర్సింహ్మా వివిధ మండల శాఖల అధ్యక్ష కార్యదర్శులు కె.రమణ- సంధ్య ఎస్.సైదులు, కొమర్రాజు సైదులు, ఆదిమల్ల శ్రీను, రవీందర్, ఎం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కుటుంబాలకు ఆర్థికసాయం అందజేత



నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని పూల్యాతండాకు చెందిన రమావత్ పాండు, ముడావత్ బుజ్జి డిశంబర్ 25 న నిడమానూరు మండలం వేంపాడు స్టేజీ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఈ విషయం తెలుసుకొని శుక్రవారం బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్ శ్రీ వైష్ణవి కన్‌స్ట్రక్షన్స్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి వారి కుటుంబాలకి వెళ్లి పరామర్శించి ప్రతి కుటుంబానికి రూ.10వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరిసాగర్ వైస్‌ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, నెల్లికల్లు సర్పంచ్ జనార్ధన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ,తిరుమలనాథ గుడి చైర్మెన్ బుర్రి రాంరెడ్డి, మాజీ కో ఆపరేటివ్ నాగెండ్ల కృష్ణారెడ్డి,షేక్ ముస్తాఫ, వివియస్ ప్రసాద్,వెంకన్నయాదవ్,బాణావత్ శ్రీను, మాజీ సర్పంచ్ సీతారాములు, పదో వార్డు శ్రీను, బాలాజీ గుడి చైర్మెన్ మోతిరామ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీను నాయక్,గజ్జల శివానందరెడ్డి, గజ్జల నాగార్జునరెడ్డి, వంగాల భాస్కర్‌రెడ్డి,ఇస్రం లింగస్వామి, అనుముల కోటేష్, గడ్డం సజ్జన్, అబ్దుల్ కరీం,పూల్యాతండావాసులు పాల్గొన్నారు.

శబరిలో అయ్యప్ప మాలదారులకు సౌకర్యాలు కల్పించాలి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఆంధ్ర తెలంగాణ తెలుగు రాష్ట్రాల నుంచి భారీగా అయ్యప్ప మాలధారులు కేరళలోని శబరి యాత్రకు ప్రతి ఏటా లక్షలాదిగా వెళ్లడం ఆనవాయితీగా మారిందని శబరిలో అయ్యప్ప దీక్షాపరులకు దర్శనానికి కావలసిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకుఅఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జాతీయ అధ్యక్షులు రాజుదేశ్ పాండే జాతీయ ప్రధాన కార్యదర్శి కొండా దేవయ్య జాతీయ ప్రచార కార్యదర్శ ప్రేమ్ గాంధీతెలంగాణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పెందోట సోము కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అయ్యప్ప మాలధారులు భక్తిశ్రద్ధలతో దీక్షను పూర్తి చేసి శబరి యాత్రకై వెళ్లే వారికి వివరాలను మాలాధారణ చేసేటప్పుడే దేవదాయ శాఖ అధికారులు వెబ్సైట్ ద్వారా వివరాలు నమోదు చేసుకొని శబరి యాత్రకు వచ్చినవారికి సకల సౌకర్యాలు కల్పించే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శబరి యాత్రలో అయ్యప్ప దర్శనానికి 20 నుంచి 40 గంటల సమయం పడుతుందని దీంతో మాలాదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. శబరి యాత్ర కు వచ్చిన వారి వివరాలను ముందస్తుగా నమోదు చేసుకొని అందరికీ సౌకర్యవంతంగా దర్శనం చేసుకునేందుకు అవకాశాలు కల్పించాలని వారు కోరారు. కేరళ ప్రభుత్వం అయ్యప్ప మాలధారులను పట్టించుకోకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. తెలంగాణ ఆంధ్ర కేరళ రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు కేంద్ర ప్రభుత్వం సమన్వయం చేసుకుంటూ అయ్యప్ప మాలధారులకు సౌకర్యాలు కల్పించాలని కోరారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే వేముల వీరేశం



నవతెలంగాణ-చిట్యాలటౌన్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆరు గ్యారంటీ పథకాలు గ్యారెంటీగా అమలు చేసి ప్రజలకు ఇచ్చిన మాట తప్పక నెరవేరుస్తామని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని ఐదో వార్డులో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ,కౌన్సిలర్ జడల పూలమ్మ చిన్న మల్లయ్య, డిప్యూటీ తహసిల్దార్ రాగ్య నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జడల చిన్న మల్లయ్య యాదవ్ ,జంపాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

అభయ హస్తం పేద ప్రజలకు వరం

నవతెలంగాణ-దేవరకొండ

పేద ప్రజలకు అభయ హస్తం వరమని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు.శుక్రవారం దేవరకొండ పట్టణంలో 11 వ వార్డులో ప్రజల నుంచి ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించారు. ప్రజా పాలన కార్యక్రమంలో అర్హులైన పేదలందరూ అభయాసం కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ, కమిషనర్ వెంకటయ్య, సిరాజ్ ఖాన్, యూనూస్, పున్న వెంకటేశ్వర్లు , తదితరులు పాల్గొన్నారు.

రాగ్య నాయక్ వర్ధంతి

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ హిల్‌కాలనీలో మాజీ ఎమ్మెల్యే రాగ్యానాయక్ 22వ వర్ధంతి సందర్భంగా ఆలిండియా బంజారా సేవ సంఘం నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రమౌళినాయక్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.అనంతరం జోహార్ రాగ్యానాయక్ అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో నందికొండ 5వ వార్డ్ కౌన్సిలర్ రమేష్‌జీ, నాయకులు ఆదాసు విక్రమ్,బాలాజీనాయక్, సురేష్, వీరయ్య, మహిళా నాయకులు చుక్కా నిర్మల, సునందారెడ్డి, సపావత్ విజయ్ ,తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు



నవతెలంగాణ-శాలిగౌరారం

శాలిగౌరారం మండలం ఉప్పలంచ గ్రామంలో శుక్రవారం ప్రజా పాలన అభయహస్తం 6 గ్యారెంటీ ల అమలుకు దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేసేందుకు అభయ హస్తం ప్రజాపాలన గ్రామసభల ద్వారా దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని అర్హులైన పేదలందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని ప్రతి ఒక్కరు దరఖాస్తులను చేసుకోవాలని సూచించారు. గ్రామాలలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా అధికారులు అప్రమత్తంగా ఉంటూ దరఖాస్తులను స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి శ్రీధర్ రెడ్డి, ఎంపీడీఓ రేకల లక్ష్మయ్య, జడ్పీటీసీ ఎర్ర రణీల యాదగిరి, గ్రామ సర్పంచ్ బండారు మల్లయ్య, డీసీసీ ఉపాధ్యక్షులు అన్నెబొయిన సుధాకర్ ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సమరం రెడ్డి, ఎంపిటిసి లు నక్క శంకరమ్మ మల్లేష్, నాయకులు చాడ సురేష్ రెడ్డి, వేముల గోపీనాథ్, కాంగ్రెస్ నాయకులు గూని వెంకటయ్య, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

నామినేటెడ్ పదవులు ఇచ్చి ఎన్ ఎస్ యు ఐ నాయకులను ఆదుకోవాలి



నవతెలంగాణ-శాలిగౌరారం

తొమ్మిదేళ్లు అధికారంలో లేకున్నా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కష్ట నష్టాలు ఎదుర్కొని ఆహర్నిశలు కృషి చేశామని, రాష్ట్రం లో ముఖ్యంగా తుంగతుర్తి ఎమ్మెల్యే గా మందుల సామెల్ గెలవడానికి ఎన్ ఎస్ యు ఐ నాయకులు బాగా కష్టపడ్డారని, నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎన్. ఎస్. యు. ఐ. నాయకులకు నామినేటెడ్ పదవులు కల్పించి ఆదుకోవాలని ఎన్. ఎస్. యు. ఐ. తుంగతుర్తి నియోజకవర్గం నాయకులు మిర్యాల సాయి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా శుక్రవారం నాడు మిర్యాల సాయి మాట్లాడుతూ గత తొమ్మిది ఏళ్లలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన అరాచకాలు ఆగడాలు తట్టుకొని నిలబడ్డామని, మాపై ఎన్నో తప్పుడు కేసులు బనాయించారు కానీ వాటిని ఎదుర్కొని కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన ఎన్. ఎస్. యు. ఐ. నాయకులకి రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు రాష్ట్ర ప్రభుత్వ నామినేటెడ్ పదవులలో సముచితమైన స్థానం కల్పించి ప్రోత్సహించాలని ప్రభుత్వాన్ని కోరారు.

పీఏసీఎస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులపై అవిశ్వాసం

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మండలం తడకమళ్ల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడు సంజీవరెడ్డి, ఉపాధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లుపై అవిశ్వాస తీర్మాణం ప్రవేశపెట్టడానికి కమిటీ సభ్యులు శుక్రవారం జిల్లా సహకార అధికారికి ఏకగ్రీవంగా తీర్మాణాన్ని అందజేశారు.దీంతో జిల్లా సహకార సంఘం ఆదేశానుసారం జనవరి 18న ఉదయం 11గంటలకు సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా సహకార అధికారి ఆదేశాలు జారీ చేసినట్లు సభ్యులు చెన్నరాని శ్రీనివాస్, జిల్లా నగేష్, గుండు కోటయ్య, భాస్కర్లతోపాటు సభ్యులు పేర్కొన్నారు.

రాగ్యా నాయక్ సేవలు మరువలేనిది

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

కాంగ్రెస్‌కు ధీరావత్ రాగ్యానాయక్ చేసిన సేవలు మరువలేనిదని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు .శుక్రవారం రాగ్యానాయక్ వర్ధంతి సందర్భంగా బస్టాండ్ ఎదుట ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అదేవిధంగా రాజీవ్ భవన్‌లో రాగ్యానాయక్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమం అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారన్నారు.సుదీర్ఘకాలం పాటు కాంగ్రెస్‌లో ఉండి జిల్లాలో పార్టీ బలోపేతానికి ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు.పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉండి అన్ని వర్గాలకు ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు చేశారన్నారు.ఆయన నాయకత్వంలో ఎంతోమంది కార్యకర్తలు నాయకులుగా ఎదగారని చెప్పారు.ఆయన ఆశయ సాధన కోసం కార్యకర్తలకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ చీఫ్ విప్ భారతీ రాగ్యానాయక్, డీసీసీ అధ్యక్షులు శంకర్‌నాయక్,పీసీసీ నాయకులు స్కైలాబ్ నాయక్, రామలింగయాదవ్, నూకల వేణుగోపాల్‌రెడ్డి, చిరుమర్రి కృష్ణయ్య, మహబూబ్‌అలీ, గాయం ఉపేందర్‌రెడ్డి, తలకొప్పుల సైదులు,ఎండి సలీం, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరిసాగర్ : మండల కేంద్రంలో మెయిన్ సెంటర్లో కాంగ్రెస్ పార్టీ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు ఆంగోత్ బాలునాయక్ ఆధ్వర్యంలో దేవరకొండ మాజీ ఎమ్మెల్యే ధీరావత్ రాగ్యానాయక్ 22వ వర్ధంతిని నిర్వహించారు.ఆ పార్టీ మండలనాయకులు శాగం పెద్దిరెడ్డి రాగ్యానాయక్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్, యూత్ మండల అధ్యక్షులు అనుముల అంజి, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఆంగోత్ నరేష్‌నాయక్, స్థానిక సర్పంచ్ శాగం శ్రావణ్ కుమార్‌రెడ్డి, బిచ్యాలునాయక్, హరినాయక్, రమేష్ నాయక్, జవహర్‌నాయక్, నాగనాయక్, సురేష్‌నాయక్, రాజు నాయక్,జానునాయక్, రమేష్‌నాయక్, పాండునాయక్, నెహ్రూ నాయక్, రంగా నాయక్, పుణ్యానాయక్, నాగేందర్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.



ఆరు గ్యారంటీలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలి

- ఆర్డీఓ రాములు



పెద్దఅడిశర్లపల్లి...

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి

ఆరు గ్యారంటీలను అర్హులైన ధరఖాస్తుదారులు సద్వినియోగం చేసుకొవాలని దేవరకొండ ఆర్డీఓ, డివిజనల్ ప్రత్యేక అధికారి బి.రాములు అన్నారు. మండలంలో శుక్రవారం రెండవ రోజు నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడారు.అంగడిపేట, అజ్మాపురం, కేశమనేనిపల్లి, పుట్టంగండి గ్రామపంచాయతీలలో మండల స్థాయి అధికారులు ఎంపీడీవో అజ్మీరా దేవిక, తహసీల్దార్ శ్రీనివాసరావు ,ఎంపీఓ వి.మోహన్‌రెడ్డి, ఏపీవో శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో అభయ హస్తం పథకంలోని ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా గ్రామ,వార్డు సభలు నిర్వహించి మహాలక్ష్మీ, రైతు భరోసా,చేయూత, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇళ్ళు పథకాలకు అర్హుల నుండి దరఖాస్తుల స్వీకరణ సరళిని పరిశీలించి ,దరఖాస్తుదారులకు ఇబ్బందులు కలవకుండా చూడాలని అధికారులకు సూచించారు. రోజుకు 60 నుంచి 70 శాతం వరకే దరఖాస్తుల స్వీకరణ జరుగుతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ :మండలంలోని కుదాబాక్షపల్లి,తిరుగండ్లపల్లి,రాజపేట తండా,శివన్నగూడ గ్రామాలలో అధికారులు లబ్దిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, తహసీల్దార్ బక్క శ్రీనివాసులు, ఎంపీడీవో జే.వెంకటేశ్వరరావు,డిప్యూటీతహసీల్దార్ తారకరామన్, ఆర్ఐ బషీర్, సూపరింటెండెంట్ సయ్యద్ యాకూబ్, ఏపీయం సంకు హరి, ఏపీవో వెంకటేశం,ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు యశోద,పద్మ,సర్పంచులు సబిత యాదగిరిరెడ్డి,సక్కుబాయి బిచ్చునాయక్,అయిత పాక జంగయ్య,సుధాకర్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

బెల్టు షాపుల నిషేధంపై తీర్మానం

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని కేతెపల్లి గ్రామంలో ప్రజలు తమ గ్రామంలో బెల్టు షాపులను పూర్తిగా నిషేధిస్తు గ్రామ సర్పంచ్ కోరే హేమలత యాదయ్య ఆధ్వర్యంలో గ్రామ ప్రజలంతా ఉమ్మడిగా తీర్మానం చేసి శనివారం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ హేమలత మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో ఏ ఒక్క గ్రామంలో బెల్ట్ షాపు ఉండకూడదని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీసుకున్న నిర్ణయం మేరకు ఆయన లక్ష్యసాధన కోసం కేతపల్లి గ్రామ ప్రజలు కట్టుబడి గ్రామంలో బెల్ట్ షాపుల నిషేధంతో పాటుగా గుడుంబా రహిత గ్రామంగా మార్చడానికి తీర్మానించుకున్నామన్నారు.తీర్మాన ప్రతిని నాంపల్లి పోలీస్‌స్టేషన్‌లో, ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో సమాచారం నిమిత్తం అందజేశామన్నారు.ఈ కార్యక్రమంలో కోరే యాదయ్య, వడ్లకొండ రమేష్, రాజబోయిన వేలాద్రి, రాజబోయిన శ్రీరాములు, పెరిగేటి జగన్, వడ్లకొండ శంకర్, పిల్లి పెద్ద ఎల్లయ్య, కోరే వెంకటేష్, పగిళ్ల అభి, పగిళ్ల నాగార్జున, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బీసీ ఐపీఎస్ అధికారి నవీన్ కుమార్ పై ఆరోపణలు సరికాదు

నవతెలంగాణ-మిర్యాలగూడ

బీసీ ఐపీఎస్ అధికారి నవీన్‌కుమార్‌పై ఆరోపణలు సరికాదని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.నిజాయితీపరుడైన బీసీ అధికారిని తప్పుడు ఫిర్యాదు కేసులు ఇరికించారని ఆయన ఆరోపించారు.ఒక ఐపీఎస్ అధికారికే ఇలా జరిగితే సామాన్యుల పరిస్థితి ఎందని అన్నారు.ఒక ఐపీఎస్ ఆఫీసర్ కు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే ఇలా అరెస్ట్ చేసి విచారించడం సరికాదన్నారు. పోలీస్ శాఖలో మరియు ఇతర శాఖలో బీసీ ఆఫీసర్ల పైన వేధింపులకు జరుగుతున్నాయని అన్నారు. నవీన్ కుమార్ కు త్వరలో ప్రమోషన్ రావాల్సి ఉందని, అందుకే కావాలని కేసులు ఇరికించే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు.దీనిపై సీఎం రేవంత్‌రెడ్డి జోక్యం చేసుకోవాలని అదేవిధంగా ఈ విషయంపై త్వరలో జాతీయ బీసీ కమిషన్‌ను కలిసి ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలంలోని అజ్జాలపురం,కమ్మగూడ, రాంరెడ్డి పల్లి గ్రామాలలో శుక్రవారం ఏపీజీవీబీ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా లెంకలపల్లి ఏపీజీవీబీ బ్యాంక్ మేనేజర్ రూపశ్రీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను తెలుసుకొని బ్యాంకు సేవలు వినియోగించుకోవాలని సూచించారు.ప్రజలకు అర్థమయ్యే విధంగా ప్రాజెక్టర్ సహాయంతో వివరించారు.ఈ సందర్భంగా మర్రిగూడ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు వైద్య శిబిరం ఏర్పాటు చేసి టీబీ వ్యాధిపై అవగాహన కల్పించి పరీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది, వైద్యులు, నర్సులు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్స్, తదితరులు, పాల్గొన్నారు.

ఎంజీయూలో పలు శాఖలకు బీఓఎస్‌ల నియామకం



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

విశ్వవిద్యాలయ పరిధిలో నిర్వహిస్తున్న వివిధ కోర్సులకు నూతన బీఓఎస్‌లుగా నియమిస్తూ రిజిస్టర్ ఆచార్య అలువాల రవి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. లా డిపార్ట్మెంట్ కు ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆచార్యులు డి.వెంకటేశ్వర్లు, పొలిటికల్ సైన్స్ విభాగానికి ఉస్మానియా అధ్యాపకులు ఆచార్య సిహెచ్.వెంకటేశ్వర్లు, అరబిక్ డిపార్ట్మెంట్‌కు ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆచార్యులు డా సైదా తలత్ సుల్తానా, డాటా సైన్స్ విభాగానికి ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆచార్యులు డా ఎన్ సి హెచ్ భట్టాచార్యులు, ఉర్దూ డిపార్ట్మెంట్ కు శాతవాహన విశ్వవిద్యాలయం ఆచార్యులు డా మహమ్మద్ జాఫర్‌ను నియమించారు. వీరు రెండేళ్ల పాటు డిఓఎస్ఎస్ విధులు నిర్వర్తించనున్నారు. ఆయా శాఖల పాఠ్యాంశాల కూర్పు పరీక్షల విధివిధానాలు రూపకల్పన, నిర్వహణ, పర్యవేక్షించనున్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు అందించాలి

నవతెలంగాణ-చండూరు

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరు పథకాలు ప్రతి పేదవాడికి గ్యారంటీగా అందించాలని సీపీఐ మండల కార్యదర్శి నలపరాజు సతీష్ కుమార్ కోరారు. చండూర్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం అమలుచేస్తున్న మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలతో పేదల స్థితిగతులు మారతాయన్నారు. పథకాల అమలులో ఎలాంటి పైరవీలకు తావుండబోదని, ప్రజలు నేరుగా అధికారులను సంప్రదించి తమ అనుమానాలను నివృత్తి చేసుకో వాలన్నారు. ఈ సమావేశంలో దోటి వెంకన్న, చీకటిమడి యాదయ్య, అందరిక పరమేష్, దోమల శీను, భూతరాజు శ్రీను చెరుకు లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

'యువత స్వశక్తితో ఎదగాలి'

నవతెలంగాణ-చివ్వెంల

యువత వ్యాపార రంగంలో రాణించి స్వశక్తితో ఎదగాలని మాజీ ఎంపీపీ రౌతు నర్సింహారావు అన్నారు.వట్టిఖమ్మంపహాడ్ గ్రామంలో ఎస్కే. జాని చికెన్ సెంటర్‌ను స్థానిక సర్పంచ్ కలకొండ కరుణ శ్యాంసన్‌తో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు రావిచెట్టు సత్యం,కో ఆప్షన్ సభ్యులు షేక్ దస్తగిరి, మాజీ ఎంపీటీసీ పబ్బు సైదులు, మహ్మద్ మునీర్‌ఖాన్, పబ్బు నాగయ్య, గన్నోజు శ్రీధర్, షేక్ యాకుబ్, షేక్ జానీపాషా , సలీం , తదితరులు పాల్గొన్నారు.



చిట్యాల మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాల మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పాలకవర్గ సమావేశం చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మొదటిసారిగా హాజరుకావడంతో ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన వారు గ్యారెంటీ పథకాలను తప్పకుండా అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామ్ దుర్గా రెడ్డి కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య ,జడల పూలమ్మ చిన్న మల్లయ్య, పందిరి గీతా రమేష్, జిట్ట పద్మ బొందయ్య , సిలువేరు మౌనిక శేఖర్, కోనేటి కృష్ణ, రేముడాల లింగస్వామి, కోఆప్షన్ సభ్యులు పాటి మాధవరెడ్డి, ఎండి జమీరుద్దీన్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో టీఎస్‌యూటీఎఫ్ కీలక పాత్ర

- టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి గేర నర్సింహ

నవతెలంగాణ-చింతపల్లి

ఉపాధ్యాయులెదుర్కుంటున్న సమస్యల పరిష్కారంలో టీఎస్‌యూటీఎఫ్ కీలకపాత్ర పోషిస్తుందని ఆ సంఘం జిల్లా కార్యదర్శి గేర నర్సింహ అన్నారు.శుక్రవారం ఆ సంఘం మండలమహాసభ సెయింట్ మేరీ పాఠశాల కురుమేడు గేటులో అధ్యక్షులు గ్యార సంపత్ అధ్యక్షత నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన నాయకులు కాశిరెడ్డి కృష్ణారెడ్డి, కోట్ల యాదగిరితో కలిసి



మాట్లాడారు.ఇటీవల ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు, రాష్ట్ర ప్రభుత్వం వారి మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా సీపీఎస్‌ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు.అర్ధాంతరంగా ఆగిపోయిన ఉపాధ్యాయుల బదిలీలు మరియు పదోన్నతులు వెంటనే చేపట్టాలని, పెండింగ్‌లో ఉన్న 3 డీఏలను వెంటనే విడుదల చేయాలని, మోడల్ స్కూల్ టీచర్ల బదిలీలు, పదోన్నతుల చేయాలని కస్తూరిబాగాంధీ ఉపాధ్యాయులకు మినిమం బేసిక్ పే వర్తింపజేయాలని కోరారు.పాఠశాలలకు స్కావెంజర్లను నియమించాలని, మోడల్ స్కూల్,కస్తూరిబా గాంధీ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని వారికి వేతనాలను మొదటి తేదీన జమ చేయాలని అలాగే ఎయిడెడ్ టీచర్లు రెండు నెలల నుండి వేతనాలు రాక చాలా ఇబ్బందులు పడుతున్నారని వారికి వెంటనే ప్రభుత్వం వారి వేతనాలు జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అధ్యయనం అధ్యాపనం సామాజిక స్పృహ లక్ష్యాలతో, హక్కులు బాధ్యతలు రెండు నేత్రాలుగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఉపాధ్యాయులు సంక్షేమానికి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి మరియు విద్యార్థులు నమోదు పెంచడానికి కృషి చేస్తుందని వారన్నారు. అనంతరం 2023 -24 విద్యా సంవత్సరంనకు చింతపల్లి మండల నూతన కమిటీని ఎన్నికల అధికారి యాదగిరి గారి సమక్షంలో, ఎన్నికల పరిశీలకులుగా కె. కృష్ణారెడ్డి గారు ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా జింకల సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శిగా, నేరేడ గొమ్ము ఏడుకొండలు ఉపాధ్యక్షుడుగా దొడ్డి నరసింహ మహిళా ఉపాధ్యక్షులుగా శ్రీమతి లింగంపల్లి హైమావతి కోశాధికారిగా ఇరిగి స్వామ గారిని, కుటుంబ సంక్షేమ నిధి కన్వీనర్ గా బండారు గోవర్ధన్ గారిని మరియు వివిధ కమిటీల కన్వీనర్లను ఏకగ్రీవంగాఎన్నుకోవడం జరిగింది. అనంతరం నల్లగొండ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఎర్ర శ్రీరాములు ఇస్లావత్ హనుమంత్ మరియు యస్. రేణుక,జిల్లా నాయకులు ఘనంగా సన్మానించారు.

పార్టీలకతీతంగా ప్రజా పాలన

- విద్యాసంస్థలు పూర్తిగా నిర్వీర్యం
- సర్వసభ్య సమావేశంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

పార్టీలకతీతంగా ప్రజా పాలన అందిస్తామని, గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ విద్యా సంస్థలు పూర్తిగా నిర్వీర్యమయ్యాయని ప్రభుత్వ విప్ ,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం, యాదగిరిగుట్ట మండల



ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చీర శ్రీశైలం అధ్యక్షతన నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఆయన హాజరయ్యారు. వివిధ శాఖల పై చర్చలు జరిగిన అనంతరం ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యని ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ మండలంలో అన్ని శాఖలకు నిధులు కేటాయిస్తామని, పెండింగ్ పనులతో పాటు కొత్త పనులకు కూడా నిధులు మంజూరు చేయిస్తాను అన్నారు. 2006 నుండి 13 వరకు సర్పంచులకు గౌరవం ఉండేదని, 2014 తర్వాత సర్పంచులకు మర్యాద లేకుండా పోయిందన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన పొరపాట్లు ఇకపై జరగవన్నారు. పార్టీకలతీతంగా ప్రజాపాలన సాగుతుందని, ఆరు గ్యారంటీలు గడపగడపకు చేరేలా స్థానిక ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ప్రజాపాలన లో ప్రతిఒక్కరూ బాధ్యత తీసుకోవాలన్నారు. గ్యారంటీలను ఇంప్లిమెంట్ చేస్తే భవిష్యత్తు బాగుంటదని, గత ప్రభుత్వం చేసిన తప్పులను చేయ బోమన్నారు. అధికారులు ప్రజాప్రతినిధుల సహకారంతో ఆలేరు అభివృద్ధి చేసుకుందాం అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ తోటకూరి అనురాధ బీరయ్య, ఎంపీడీఓ ప్రభాకర్ రెడ్డి, సర్పంచులు భీమగాని రాములు, మొగిలిపాక తిరుమల రమేష్, తెల్జురి శ్రీశైలం, తోటకూర బీరయ్య, ఎంపీటీసీలు విజయ వీరయ్య, అరుణ, ఐలయ్య, పలు శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

మరుగున పడిన మానవత్వం

నవతెలంగాణ- తిరుమలగిరి

మానవత్వం మరుగున పడింది. కన్నపేగు కర్కశంగా మారింది.కన్నప్రేగు తెంచుకొని బయట ప్రపంచంలోకి వచ్చిన ముక్కుపచ్చలారని శిశువులను చంపేందుకు వెనకాడటం లేదు. ఆ తల్లికి శిశువు భారమనిపించి చంపేసిందో లేక, అనారోగ్యంతో చనిపోవడంతో దూరం చేసుకుందో , లేక విలాస వంతమైన జీవితం గడిపేందుకు చిన్నారి అడ్డుగా ఉన్నారని అనుకుందో ఆ నవజాతి శిశువును గుడ్డలో కట్టేసి కాలువలో పడేసిన సంఘటన తిరుమలగిరి



మున్సిపల్ పరిధిలో చోటుచేసుకుంది. తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని సాకలిమోరి సమీపంలో గల చెరువు కాలువలో సుమారు ఒంటి గంట సమయంలో గుర్తుతెలియని ఆడ నవజాతి మృతదేహం కనబడిందని, నాలుగు రోజుల కింద గుర్తుతెలియని వ్యక్తులు పడవేసినట్లు గుర్తించి మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఆంగోత్ లక్ష్మణ్ సిబ్బందితో మృతదేహాన్ని బయటకు తీశారు.స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుంది

- మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు

నవతెలంగాణ-చౌటుప్పల్

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని మున్సిపల్ చైర్మెన్‌వెన్‌రెడ్డి రాజు అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడపల్లి గ్రామంలోని 4,5,6,15 వార్డుల్లో రెండో రోజు ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సారథ్యంలో ఇందిరమ్మ రాజ్యం తిరిగి తీసుకురావడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభయహస్తం, ఆరు గ్యారంటీల అమలుకు రెండో రోజు శ్రీకారం చుట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ జగన్నాథరావు, మున్సిపల్ కమిషనర్ ఎస్.భాస్కర్‌రెడ్డి, ఏసీపీ మొగులయ్య, సీఐ దేవేందర్, హెల్త్ ఆఫీసర్ వేణుగోపాల్, మున్సిపల్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు సుర్వి నర్సింహాగౌడ్, కౌన్సిలర్లు ఉబ్బు వరమ్మవెంకటయ్య, అంతటి విజయలక్ష్మీబాలరాజుగౌడ్, పోలోజు వనజ, ఆలె నాగరాజు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సంజీవని ఆస్పత్రిలో 12 కిలోల కణితి తొలగింపు

నవతెలంగాణ-దేవరకొండ



దేవరకొండ పట్టణంలోని సంజీవని ఆస్పత్రిలో మహిళ కడుపు నుండి 12 కిలోల కణితి తొలగించిన సంఘటన శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. నేరేడుగొమ్ము మండలం పడమటితండాకు చెందిన హంలీ కొన్ని నెలలుగా కడుపునొప్పి మరియు కడుపుఉబ్బడం సమస్యలతో బాధపడుతుంది.పరిస్థితి విషమించడంతో కుటుంబసభ్యులు స్థానిక సంజీవనిఆస్పత్రిలో డాక్టర్ కృష్ణను సంప్రదించారు. స్కానింగ్ చేయగా కడుపులో పెద్ద కణితి ఉన్నట్లు డాక్టరు గుర్తించారు.ఆలస్యం చేస్తే ప్రమాదమని భావించిన సంజీవని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ సర్జన్ డా. కృష్ణ మత్తు వైద్యుడు డా. జవహర్‌లాల్ ఆపరేషన్ చేసి పేషెంట్ కడుపులో నుంచి 12 కిలోల కణితిని విజయవంతంగా తొలగించినారు.అనంతరం డా. కృష్ణ విలేకర్లతో మాట్లాడుతూ మహిళల గర్భసంచులలో పెరిగే ఇలాంటి అతి పెద్దగడ్డలను తొలగించాలంటే హైదరాబాద్ లాంటి పెద్దపెద్ద నగరాలలో మాత్రమే సాధ్యమన్నారు. ఆపరేషన్ కోసం అనేక రకాల పరీక్షలు నిపుణులైన వైద్యులతోనే సాధ్యం, కానీ అతి మారుమూల ప్రాంతమైన దేవరకొండలో 12 కిలోల కణితిని తొలగించడం మొట్ట మొదటిసారని తెలిపారు.సాహసోపేత వైద్య చికిత్స అందించిన డా. కృష్ణ ను పలువురు అభినందించారు.ఈ ఆపరేషన్‌లో వైద్య సిబ్బంది నాగ, మంజుల, శాంతి, నందు తదితరులు పాల్గొన్నారు.

కరెంట్ షాక్‌తో యువ రైతు మృతి

నవతెలంగాణ-నేరేడుచర్ల


కరెంట్ షాక్ తో యువ రైతు మృతి చెందిన సంఘటన మండలంలోని ముకుందాపురం గ్రామంలో చోటుచేసుకుంది. నేరేడుచర్ల ఎస్ఐ.పి పరమేశ్ తెలిపిన వివరాల ప్రకారం ముకుందాపురం గ్రామానికి చెందిన గాజనబోయిన సైదులు తండ్రి రాములు వయస్సు 39 గౌడ కులానికి చెందిన వ్యవసాయ కూలీ, వ్యవసాయ పనుల నిమిత్తం కల్లూరు రెవిన్యూ పరిధిలోని పొలం వద్ద పొలం కరికట్టు చేసే క్రమంలో పొలంలోని కరెంటు మోటార్ స్టార్టర్ వైరు తగిలి కరెంట్ షాక్ గురై ప్రమాదవశాత్తు అక్కడికక్కడే చనిపోయారు. మృతునికి భార్య , కూతురు కుమారుడు ఉన్నారు. కూతురికి వివాహమైనది. కుమారుడు పదో తరగతి చదువుతున్నాడు. జరిగిన ఘటనపై మృతిని భార్య సరిత ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేసి విచారణ చేపట్టినట్లు తెలిపారు.

'బడుగు,బలహీన వర్గాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం'

నవతెలంగాణ-మోతె

బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి తమ ప్రభుత్వధ్యేయమని జెడ్పీటీసీ పందిళ్ళపల్లి పుల్లారావు అన్నారు.శుక్రవారం మండలపరిధిలోని రాఘవపురం ఎక్స్ రోడ్డు గ్రామంలోని ప్రజాపాలనలో ఆయన మాట్లాడారు.మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతినెలామహిళలకు తమ ప్రభుత్వం రూ.2500 అందిస్తుందన్నారు గ్యాస్ సిలిండర్‌ను 500 రూపాయలకు అందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి అధికారి సామ మాధవరెడ్డి,డిప్యూటీ తహసీల్దార్ సారయ్య, ఎంపీడీవో హరిసింగ్‌నాయక్ ,విద్యుత్ ఏఈ శాంత, ఏఈ మణికంఠ,ఏపీఓ మహేష్, అంగన్వాడీ టీచర్ నిమ్మల సంధ్య, ఆశావర్కర్ కొమరగిరి జ్యోతి, వీబీకే శ్రీలత, ఏఎన్ఎం పజ్జూరి రాధిక, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు బట్టిపల్లి నాగమల్లయ్య, నాయకులు కోలలింగయ్య, కోల ఉపేందర్, కన్నంతరెడ్డి వెంకట్‌రెడ్డి, కారింగుల జానయ్య పాల్గొన్నారు.





నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి

నవతెలంగాణ-రామన్నపేట

విద్యా విధానంలో అసమానతలు తీసుకువచ్చే నూతన జాతీయ విద్య విధానాన్ని రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు మేకల జలేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్ లో జనవరి 12న ఢిల్లీలో నిర్వహించే చలో పార్లమెంట్ ముట్టడి కార్యక్రమం వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజేపి ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జాతీయ విద్య విధానం పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలను చదువుకు దూరం చేస్తుందని, కార్పొరేట్ దోపిడిదారులకు తివాచీ పరుస్తుందని ఆరోపించారు.కంద్ర ప్రభుత్వం అవలంబించే విద్యా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుండి విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పుట్టల ఉదయ్, కంబాల పల్లి సాయి, జంపాల దినేష్, దామెర వంశీ, మేకల శివ పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తాం

- అదనపు కలెక్టర్ వీరారెడ్డి

నవతెలంగాణ-వలిగొండరూరల్



అర్హులైన ప్రతి పేద వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తామని అదనపు కలెక్టర్ (పంచాయతీరాజ్) వీరా రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని టేకులసోమారం, లోతుకుంట, ముద్దాపురం, లింగరాజు పల్లి, పహిల్వాన్ పురం, వెంకటాపురం గ్రామాలలో ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించారు. టేకులసోమారంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలను అమలుపరిచారని, మిగతా గ్యారెంటీలకోసం ప్రభుత్వం ప్రజల వద్దకే వచ్చి తమ తమ గ్రామాలలో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని ప్రతి ఒక్కరు అర్హులైన వారు దరఖాస్తులు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

రైతుబంధు ఐదెకరాల లోపే చేస్తారా..!

- రూ.రెండు లక్షల రుణమాఫీ ఏమైంది?
- శిఖం భూముల పరిరక్షణ గాలికేనా?
- సర్వసభ్య సమావేశంలో పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు,
- ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ముందుకు వెళ్లాలి
- ఎంపీపీ మనిమిద్దె సుమన్

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

నల్లగొండ మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం జరిగిన మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో సభ్యులు పలు ప్రశ్నలు లేవనెత్తారు. సాదాసీదాగా కొనసాగింది. ఎంపీపీ మనిమిద్దె సుమన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, వైస్ఎంపీపీ జిల్లెపల్లి పరమేశ్ తోపాటు మొత్తం 31 మంది సర్పంచ్ లకు గాను పదిమంది సర్పంచులు మాత్రమే సమావేశానికి హాజరవ్వగా, 12 మంది ఎంపీటీసీలకు 10 ఎంపీటీసీలు, వివిధ శాఖల మండలాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు పలు రకాల సమస్యలతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమలు చేస్తానన్న హామీలను సభా దృష్టికి తీసుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వెంటనే రైతుబంధు ను అందరికీ అమలు చేస్తామని చెప్పి కొద్ది మందికి మాత్రమే రైతుబంధును అమలు చేశారని ఆరోపించారు. అదేవిధంగా రెండు లక్షల రుణమాఫీ ఏమైందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఐదు ఎకరాల లోపు భూమి ఉన్నవారికి తెల్ల రేషన్ కార్డు ఉంటుందా పోతుందో చెప్పాలన్నారు. గ్రామాలలో విద్యుత్ సమస్య తలెత్తుతుందని విద్యుత్ సమస్యను పరిష్కరించాలన్నారు. చెరువు శిఖం భూములు ఆక్రమణకు గురి కాకుండా సర్వే చేయించి హద్దురాళ్లను ఏర్పాటు చేయాలని గతంలో చెప్పిన ఎందుకు ఏర్పాటు చేయలేదని తహల్దార్‌ను నిలదీశారు. హద్దురాలను ఏర్పాటు చేయకపోవడం వల్ల చెరువుకు సంబంధించిన భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని వెంటనే సర్వే చేయించి హద్దురాలను ఏర్పాటు చేసి భూములను కాపాడాలి అన్నారు. గొర్రెల పంపిణీ పథకానికి సంబంధించి గతంలో అనేకమంది గొల్ల కురుమలు డీడీలు కట్టారని ఎలక్షన్ కోడ్ వచ్చినందున కొంతమంది లబ్దిదారులకు గొర్రెలను



పంపిణీ చేయలేదని డీడీ కట్టిన డబ్బులను తిరిగి ఇప్పించాలన్నారు. అనంతరం ఎంపీపీ మని మిద్దె సుమన్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేస్తూ నల్లగొండ మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లాలన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో పార్టీలకతీతంగా అన్ని సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందుతాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించిందన్నారు. జెడ్పీటీసీ ఒంగురి లక్ష్మయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మాదిరిగా అధికార పార్టీ వారికి పని చేయాలన్న నిబంధన ప్రస్తుతం ఉండదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు పోతుందన్నారు.

ప్రజాపరిపాలనలో రెండో రోజు దరఖాస్తుల వెల్లువ

- ఒక్కరోజే 505 దరఖాస్తులు

నవతెలంగాణ-తుంగతుర్తి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పరిపాలన రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గ్రామాలలో నిర్వహించిన గ్రామసభలలో ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.మండలంలోని మారుమూల



తండాల్లో అధికారులు ఉదయమే ఆయా గ్రామాలకు చేరుకొని రాష్ట్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలు కావాలంటే ప్రభుత్వం ఇచ్చిన దరఖాస్తులను పూర్తి చేసి ఇవ్వాలని తెలిపారు.దరఖాస్తు ఫారాలను గ్రామ సభకు ఒక రోజు ముందే అంగన్వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలచే ప్రతి కుటుంబానికి అందజేశారు.ఈ మేరకు శుక్రవారం ఎంపీడీవో భీమ్‌సింగ్‌నాయక్, తహసీల్దార్ యాదగిరి రెడ్డిలు టీం లీడర్లుగా ఉండి నిర్దేశించిన గ్రామాలలో గ్రామ సభలు ఏర్పాటు చేసి ఆరు గ్యారెంటీ లపై ప్రజలకు అవగాహన కల్పించారు.మండల పరిధిలోని రామన్నగూడెం తండ, సూర్యతండా, మంచ్య తండాలలో గ్రామసభలు ఏర్పాటు చేసి మొత్తంగా 505 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. అంతేగాక ప్రభుత్వం ఇస్తున్న గ్యారెంటీ లపై అవగాహన కల్పించి దరఖాస్తులను ఏ విధంగా పూర్తిచేయాలో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏడీఏ జగ్గునాయక్, వ్యవసాయ శాఖ అధికారి బాలకృష్ణ, ఎంఈఓ బోయిని లింగయ్య, అన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురువయ్య,రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు రవీందర్ రెడ్డి,మహమూద్‌ఆలీ, హెచ్ఈఓ సముద్రాల సూరి పాల్గొన్నారు.

ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్పెషల్ ఆఫీసర్ ఈఈ భద్రనాయక్ ,ఎంపీడీవో శ్రీనివాసరావు అన్నారు.శుక్రవారం మండలపరిధిలోని ఇమాంపేట గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించి మాట్లాడారు. గ్రామంలోఅర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వం అందిస్తున్న 6 గ్యారెంటీలకు దరఖాస్తు చేసుకోవా లన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ జీడిభిక్షం, వైస్ఎంపీపీ రామసాని శ్రీనివాస్‌నాయుడు, సర్పంచ్ పాముల ఉపేందర్, ఎంపీటీసీ మామిడి కిరణ్‌కుమార్, ఎస్సై ఆర్.సాయిరాం, ఉప సర్పంచ్ కుంభం రజిత వెంకన్నఅధికారులు డాక్టర్ గోపి,మిషన్ భగీరథ ఏఈ భరత్ కుమార్,సీడీపీఓ కిరణ్మయి, ఏపీఎం వెంకయ్య, పంచాయతీ కార్యదర్శి సునీల్‌కుమార్, హెల్త్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు అంగన్వాడీ టీచర్లు,ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.



ఎన్నికల్లో సోషల్ మీడియా పనితీరు చాలా అభినందనీయం

నవతెలంగాణ-అర్వపల్లి

అసెంబ్లీ ఎన్నికల్లో సోషల్ మీడియా పనితీరు చాలా మెచ్చుకోదగినదని సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ అన్నారు.హైదరాబాదులో గాంధీ భవన్‌లో తుంగతుర్తి నియోజకవర్గ సోషల్ మీడియా టీమ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గంలో సోషల్ మీడియా పనితీరును ఆయన అభినందించారు.అదేవిధంగా రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన విధానంపై వివరించారు.ఈ సమావేశంలో నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రామడుగు నవీన్‌చారి, జాజిరెడ్డిగూడెం మండల కోఆర్డినేటర్ గంట జయంత్, నాగారం మండల మీడియా కోర్డినేటర్ కొలిపాక సాయికుమార్, శాలిగౌరారం మండల కోఆర్డినేటర్ అన్నెబోయిన అనిల్,మోత్కూరు మండల కోఆర్డినేటర్ బందెల రవి, తిరుమలగిరి మండల కోఆర్డినేటర్ కొత్తపల్లి ఉపేందర్‌లి పాల్గొన్నారు.

వివిధ పార్టీల అభ్యర్థులు చేసిన ఖర్చులు వివరాలు సమర్పించాలి



నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలో సాధారణ ఎన్నికలు నిర్వహించిన నేపథ్యంలో వివిధ పార్టీల అభ్యర్థుల చేసిన ఖర్చుల వివరాలను నిర్దేశించిన సమయానికి ఖర్చుల వ్యయ పరిశీలన చేయించుకొని బిల్లులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ ఆర్‌ఓలు,ఏఈఓలను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్నికల వ్యయ ఖర్చుల పై నిర్వహించిన సమావేశంలో సూర్యాపేట, తుంగతుర్తి వ్యయ పరిశీలకులు విజయ్‌నెట్ కె, కోదాడ, హుజూర్‌నగర్ వ్యయ పరిశీలకులు ప్రమోద్ కుమార్‌లతో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీ చేసిన అభ్యర్థులు షాడో రిజిస్టర్ ప్రకారం ఆయా నియోజక వర్గాల అభ్యర్థులు కేటాయించిన తేదీలలో ఖర్చుల బిల్లులను సమర్పించాలని సూచించారు.సూర్యాపేటలో ఏఎంసీలో జనవరి 1, రెండు రోజులు బిల్లుల పరిశీలన అలాగే తుంగతుర్తి కి సంబంధించి ఈ నెల 30, 31 రెండురోజులు తుంగతుర్తి తహసీల్దార్ కార్యాలయంలో బిల్లుల పరిశీలన ఉంటుందని తెలిపారు.అదేవిదంగా హుజూర్‌నగర్, కోడాడకుసంబంధించి ఈనెల 30 నుండి జనవరి 2, వరకు ఉదాయం కోదాడ ఆర్డీఓ కార్యాలయం అలాగే హుజూర్‌నగర్‌లోని తహసీల్దార్ కార్యాలయంలో మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు బిల్లుల పరిశీలన ఉంటుందని అన్నారు. బిల్లుల పరిశీలన కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేపట్టాలని ఆర్డీఓలను ఆదేశించారు. పోటీ అభ్యర్థులు జనవరి 2 వరకు ఖర్చులకు సంబంధించిన పూర్తి బిల్లులు సమర్పించని యెడల ఆయా అభ్యర్థుల నివేదికను ఈసీఐ తగు చర్య నిమిత్తం సమర్పించడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో ఆర్డీఓలు కోదాడ సూర్యనారాయణ, హుజూర్‌నగర్ జగదీశ్వర్‌రెడ్డి, ఏఈఓలు పోటీ అభ్యర్థుల తరుపు వారు పాల్గొన్నారు.

బేటీబచావో.. బేటీ పడావో కార్యక్రమం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండలంలోని వనిపాకల గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో బేటీబచావో.బేటీపడావో కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ రోజా మాట్లాడుతూ ఆడపిల్లలను పుట్టనిద్దాం , ఎదగనిద్దాం, చదవనిద్దాం అన్ని రంగాల్లో ముందు ఉండేటట్లు చూడాలని అన్నారు. జిల్లా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ ఝాన్సీ రాణి మాట్లాడుతూ బాల్య వివాహాల గురించి వివరించారు ఆడపిల్లలకు ఏమైనా సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1098 ను ఉపయోగించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ బాణాల శ్రీనయ్య చారి, సైదులు, సునీత ,అంగన్వాడి టీచర్లు అరుణ ,ఇందిర, జానకమ్మ ,అపర్ణ ,జ్యోతి తదితరులు పాల్గొన్నారు

ప్రజాపాలన గ్రామ సభలు ప్రారంభం

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

మండల పరిధిలోని శుక్రవారం రెండవరోజు మంగలి తండా, పీపానాయక్‌తండా, రామోజీతండా, ఏపూర్ తండాలలో అధికారులు గ్రామ సభలు నిర్వహించారు. ప్రభుత్వ పథకాలపై అధికారులు అవగాహన కల్పించారు. అనంతరం దరఖాస్తు పత్రాల ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల లో ప్రత్యేక అధికారులు వెంకట్ రెడ్డి నాగేంద్ర శర్మ,ఎంపిడిఓ మల్సూర్ నాయక్, తహసిల్దార్ కృష్ణయ్య డిప్యూటీ తాసిల్దార్ పుష్ప, ఎంపీఓ సంజీవ, ఏవో దివ్య, సర్పంచులు నాగరాజు, నర్సింహ, గుగులోతు శారద, జగపతి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-నేరేడుచర్ల

బీఆర్ఎస్ నుండి 300 మంది కార్యకర్తలు మండలంలోని సోమవారం గ్రామం నుండి నేరేడుచర్ల మండల పార్టీ అధ్యక్షులు కొనతం చిన్న వెంకటరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు తాళ్ల సురేష్‌రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి పెద్దపంగా అజయ్, సోమారం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పెద్దపంగా ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ మండలఅధ్యక్షులు దోరిపల్లి రవి, ఎస్.కె రహీముద్దీన్, పకీర్, మహ్మద్ ,షేక్ అజీజ్, ఏ వన్ కరీం, దండ సంజీవరెడ్డి, కృష్ణారావు, మామిడి శ్రీను, రవి, పెద్దపంగ కర్ణాకర్, పెండెం సైదులు పాల్గొన్నారు.

రెండోరోజు వెల్లువెత్తిన 6 గ్యారంటీల దరఖాస్తులు

నవతెలంగాణ-నేరేడుచర్ల

మండలములోని దిర్శించర్ల గ్రామ పంచాయతీలో శుక్రవారం జరిగిన గ్రామ సభలో అభయ హస్తం గ్యారెంటీల దరఖాస్తుల సేకరణ కార్యక్రమాన్ని సందర్శించిన హుజూర్‌నగర్ ఆర్డీఓ ఎస్.జగదీశ్వరరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, మండల ప్రత్యేక అధికారి,జిల్లా సంక్షేమ అధికారి జ్యోతి పద్మ పాల్గొని సేకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యులు శ్రీ రాపోలు నర్సయ్య, మండల పరిషత్ ఉపాధ్యక్షులు తాళ్ళూరి లక్ష్మీనారాయణ , గ్రామ సర్పంచ్ మాగంటి.మాధవి సైదులు, తహసీల్దార్ సైదులుగౌడ్, మండల పంచాయతీ అధికారి విజయ కుమారి , విద్యుత్ శాఖ డి.ఇ.ఇ. సక్రు నాయక్ మరియు ఏ.ఇ. పందిరి. శ్రీనివాస్ పాల్గొన్నారు.

వాహన జరిమానాలపై రాయితీ అవకాశం

నవ తెలంగాణ-సూర్యాపేట

రోడ్డు నింభందనల ఉల్లంఘనకు సంబంధించి వాహనాలపై విధించిన పెండింగ్‌లో ఉన్న చాలాన్‌లపై ప్రభుత్వం, పోలీసు శాఖ రాయితీని ప్రకటించిందని ఎస్పీ రాహుల్ హెగ్డే శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ రాయితీ ప్రక్రియ దిశంబర్ 26వ తేది నుండి అమలులోకి వచ్చిందని తెలిపారు.ఈ అవకాశాన్ని వాహనదారులు, ప్రజలు సద్వినియోగం చేసుకుని వారి వాహనాలపై ఉన్న పెండింగ్ చలాన్లను చెల్లించుకోవాలని కోరారు. ఆర్టీసీ బస్సులు, తోపుడు బళ్లపై 90శాతం, ద్విచక్ర వాహనాలపై 80శాతం, ఆటోలు, నాలుగు చక్రాల వాహనాలు కార్లు, జీప్‌లు, టాక్సీలపై 60శాతం, భారీ వాహనాలపై 50శాతం రాయితీ ప్రకటించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 25వ తేదీ వరకు 608968 ఈ-చలాన్ కేసులో పెండింగ్ లో ఉన్నాయని, వీటిపై ప్రజలు స్పందించి గత మూడు రోజులు గా 30600 ఈ-చాలాన్ కేసులను పరిష్కరించుకున్నారు. దీనికి గాను రూ.31.65 లక్షల జరిమానా చెల్లించారని పేర్కొన్నారు.

ప్రజాపాలన రెండో రోజు 35109 దరఖాస్తుల స్వీకరణ

- దరఖాస్తుల స్వీకరణతో రశీదులు అందించాలి
- కలెక్టర్ ఎస్. వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

ప్రజాపాలన కార్యక్రమానికి జిల్లాలో మంచి స్పందన వస్తుందని రెండో రోజు ప్రజల నుండి 35109 దరఖాస్తులు స్వీకరించామని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ తెలిపారు.శుక్రవారం రెండో రోజు జిల్లాలోని 85 గ్రామ పంచాయతీలలో 27695 అలాగే 21మున్సిపాలిటీ వార్డులలో 7414 ప్రజల నుండి మొత్తం 35109 దరఖాస్తులు స్వీకరించామని కలెక్టర్ తెలిపారు. ప్రతి చోట వచ్చే ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలని అలాగే కౌంటర్ల వద్ద పారదర్శకతతో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి రసీదులు తప్పక అందించాలని సూచించారు. ప్రజలకు అభయ హస్తం దరఖాస్తు పూరింపులో హెల్ప్ డెస్క్ సిబ్బంది సహకారం అందించాలని సూచించారు. ప్రతి నియోజక వర్గాల ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని నిర్దేశించిన విదంగా జనవరి 6 వరకు సిబ్బంది విధులు నిర్వహించాలని నియోజక ప్రత్యేక అధికారులు నిరంతర పర్యవేక్షణ ఉంచాలని సూచించారు.

కబడ్డీ జూనియర్స్ క్రీడాకారుల ఎంపిక

నవతెలంగాణ-ఆలేరుటౌన్

జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 31న,(ఆదివారం) స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆలేరు క్రీడా మైదానంలో ఉదయం 10 గంటలకు 49వ జూనియర్ బాల, బాలికల కబడ్డీ క్రీడాకారుల ఎంపిక చేయబడుతుందని జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పూల నాగయ్య ఆలేరు పట్టణంలో శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడాకారులు 20 సంవత్సరాలలోపు వారై, బాలురు 70 కిలోలు, బాలికలు 65 కిలోలు లోపు వారై ఉండాలని , ఆధార్ కార్డు, జనన ధ్రువపత్రంతో సెలక్షన్ కు హాజరు కావాలనుకోరారు, ఇందులో సెలెక్ట్ అయిన జట్లు జనవరి 11 నుండి 14 వరకు సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్ పట్టణంలో జరుగు రాష్ట్రస్థాయి కబడి పోటీలలో పాల్గొంటారు. ఎలక్షన్లో పాల్గొనే క్రీడాకారులు ఫిబ్రవరి 5వ తేదీ 2004 సంవత్సరం తర్వాత జన్మించిన వారై ఉండాలనితెలిపారు.

ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు సన్మానం

నవతెలంగాణ-రాజాపేట

మండలంలోనీ రఘునాథపురం గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమం అనంతరం ఆలేరు ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను మండల సీనియర్ జర్నలిస్టు చీర మహిపాల్ ,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ ఘనంగా సన్మానించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి , సంక్షేమానికి కృషి చేయవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

పరామర్శ

నవతెలంగాణ-నాంపల్లి

మండలకేంద్రానికి చెందిన బిరుదోజు సక్కుబాయి(74) పది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతి చెందారు.శుక్రవారం దశదిన కర్మ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి సక్కుబాయి కుటుంబసభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

చిన్నారులకు అన్నదానం



నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

దేవరకొండ మాజీ ఎమ్మెల్యే దివం గత ధీరావత్ రాగ్యానా యక్ 23వ వర్ధంతి సందర్భంగా మండలంలోని ఫెయి త్‌బంజారా ఆశ్రమంలోని చిన్నారులకు శు క్రవారం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు దీరవత్ హన్యా నాయక్, రమాబాయి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు పాల్గొన్నారు.

నివాస గృహాలకు దూరంగా వైన్స్‌లు ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-నాంపల్లి

నాంపల్లి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఎదురుగా నివాస గృహాల మధ్యన, ప్రధాన రహదారి పక్కన ఉన్న మద్యం దుకాణాలను నివాస గృహాలకు దూరంగా ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి అన్నారు. శుక్రవారం నాంపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ నాంపల్లి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఎదురుగా ప్రధాన రహదారి వెంబడి నివాసగృహాల మధ్యన రెండు మద్యం దుకాణాలను ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేయడం వలన అక్కడ గృహాలలో ఉండే మహిళలు, పిల్లలు, రహదారి వెంటే వెళ్లే పాదాచారులు, విద్యార్థులు మద్యం దుకాణాల వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రక్కనే మద్యం దుకాణాలను ఏర్పాటు చేయడం వలన మద్యం కొనుగోలు చేసేవారు నడిరోడ్డుపైనే వాహనాలు నిలిపి మద్యం కొనుగోలు చేయడానికి వెళుతుండడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడడంతో పాటు ఈ మద్యం షాపుల వారు పర్మిట్ రూములు ఏర్పాటు చేయకపోవడం వలన మద్యం కొనుగోలు చేసిన వారు ఆ చుట్టుప్రక్కలే రోడ్ల ప్రక్కనే మద్యం సేవించి మద్యం బాటిళ్లు అక్కడే పడేస్తున్నారని తెలిపారు. మద్యం షాపుల వద్ద పర్మిట్ రూములు లేకపోవడంతో రాత్రి వేళలో చాలామంది ఎదురుగా ఉన్న గ్రామపంచాయతీలో, పల్లె ప్రకృతి వనంలో మద్యం సేవించడం జరుగుతుందని తెలిపారు.

పేద ప్రజలందరూ గ్యారెంటీ ఫలాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-నాగార్జునసాగర్



నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని పేద ప్రజలందరూ ఆరు గ్యారెంటీ ఫలాలను సద్వినియోగం చేసుకోవాలని నందికొండ 3వ వార్డు కౌన్సిలర్ శిరీష మోహన్ నాయక్ అన్నారు. ఆరు గ్యారెంటీల దరఖాస్తులను అధికారులు రెండవ రోజు ప్రజల నుండి స్వీకరిస్తున్నారు. శుక్రవారం నందికొండ మున్సిపాలిటీ పరిధి హిల్ కాలనీలోని 3వ వార్డు బాల విహార్‌లో సెంటర్‌ను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి నందికొండ కమిషనర్ ప్రభాకర్‌రెడ్డి, అవార్డు కౌన్సిలర్ నాగ శిరీష మోహన్ నాయక్ ప్రారంభించారు. దరఖాస్తులను స్వీకరించి వెంటనే దరకాస్తుదారులకు రసీదును అందజేస్తున్నారు. మూడో వార్డు ప్రజలకు మైకుల ద్వారా అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు.అనంతరం ఆమె మాట్లాడుతూ.. ప్రజా పాలన కార్యక్రమం జనవరి 6 వరకు కొనసాగుతుందని ప్రజలందరూ సంయనం పాటిస్తూ అధికారులకు సహకరిస్తూ తమ దరఖాస్తులను అందజేయాలని కోరారు.

ఆర్థిక సహాయం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన మంకాల నరేష్ దశదిన కర్మ శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు అంతటి పారిజాత నరసింహ గౌడ్ హాజరయ్యారు. నరేష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబాన్ని పరామర్శించి రూ. 5000 లు ఆర్థిక సహాయం అందజేశారు. వారి వెంట గ్రామానికి చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

6 గ్యారంటీలు అమలు చేసి తీరుతాం

- ఎమ్మెల్యే వేముల వీరేశం



నవతెలంగాణ-కేతపల్లి

తమ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను వంద రోజులలో తప్పకుండా అమలు చేసే తీరుతామని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండలంలోని కొప్పోలు గ్రామంలో శుక్రవారం ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. వచ్చేనెల 6 వరకు ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని చెప్పారు. ప్రజా పాలన కార్యక్రమంలో ప్రజలు తమ దరఖాస్తులను అందజేసి లబ్ధి పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శేఖర్ పీఏసీఎస్ చైర్మెన్ వెంకట్ రెడ్డి , మధుసూదన్ రెడ్డి, పాల్గొన్నారు.